

తుఫాన్ కారణంగా
ఏపీలో భారీగా నష్టం జరిగింది

# అఖండ భూమి

AKANDA BHOOMI TELUGU DAILY

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య సంచలన దినపత్రిక



సీఎం రేవంత్ సందేశాన్ని
ప్రజల్లోకి తీసుకెళ్లడమే లక్ష్యం

సంపుటి : 01 సంచిక : 258 ఎడిటర్ : ఈశ్వరయ్య పేజిలు : 08, శుక్రవారం 31-10-2025 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam, VishakaPatanam, Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,


## మోదీ చాలా కఠినమైన వ్యక్తి: ట్రంప్

'మోదీ గారు చూడటానికి ఎంతో మంచి వ్యక్తిలా కనిపిస్తారు, కానీ ఆయన చాలా కఠినమైన వ్యక్తి' అని అభిప్రాయపడ్డారు.



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గురించి మాట్లాడుతూ, 'మోదీ గారు చూడటానికి ఎంతో మంచి వ్యక్తిలా కనిపిస్తారు, కానీ ఆయన చాలా కఠినమైన వ్యక్తి' అని అభిప్రాయపడ్డారు.ఆయన తన ఆసియా పర్యటనలో మిగతా 2లో

## అమెరికా నుంచి సోయాబీన్స్ కొనుగోళ్లను వెంటనే ప్రారంభిస్తాం

కీలకమైన రేర్ ఎర్త్
ఎగుమతులపై వివాదానికి తెర

ఫెంటానిల్ నియంత్రణకు కఠిన చర్యలు
తీసుకుంటామని జిన్‌పింగ్ హామీ



కొంతకాలంగా వాణిజ్య యుద్ధంతో అట్టుడుకుతున్న ప్రపంచంలోని రెండు అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల మధ్య ఉద్రిక్తతలు తగ్గుముఖం పట్టాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ మధ్య గురువారం జరిగిన మిగతా 2లో

## క్లస్టర్ల ఆధారంగా నైపుణ్య శిక్షణ

**సహాయ చర్యలు వేగవంతం చేయండి**

రోడ్లపై పేరుకున్న మట్టి, బురదను తొలగించాలి

ఇళ్లకు పూర్తిస్థాయిలో విద్యుత్ సరఫరా

దెబ్బతిన్న చెరువులు,
కాల్వగట్ల పటిష్టానికి చర్యలు

తుఫాన్ జిల్లాల కలెక్టర్లకు మంత్రి ఆదేశం

క్లస్టర్ బేస్డ్ అప్రోచ్ ద్వారా నైపుణ్యాలను పెంచేలా ప్రయత్నిస్తున్నామని, స్పేస్, ఆక్వా, క్వాంటం లాంటి రంగాల్లో సంస్థలు, పరిశ్రమలకు అవసరమైన నైపుణ్య శిక్షణ అందించేలా కార్యాచరణ చేపట్టినట్టు మంత్రి లోకేశ్ ముఖ్యమంత్రికి తెలిపారు.



క్లస్టర్ బేస్డ్ అప్రోచ్ ద్వారా నైపుణ్యాలను పెంచేలా ప్రయత్నిస్తున్నామని, స్పేస్, ఆక్వా, క్వాంటం లాంటి రంగాల్లో సంస్థలు, పరిశ్రమలకు మిగతా 2లో

## మోడీది ఏపీపై సవతి తల్లి ప్రేమ

**ఇది మహా విపత్తు కాబట్టి.. ఇలా చేయండి**

మోడీది ఏపీపై సవతి తల్లి ప్రేమ అంటూ ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మండిపడ్డారు.

ఉత్తరాది రాష్ట్రాల్లో ప్రకృతి విలయాలకు వెంటనే జాతీయ విపత్తులుగా ప్రకటించుకునే ప్రధాని రాష్ట్రంపై మాత్రం మళ్లీ సవతి తల్లి ప్రేమను చూపిస్తున్నారని ఆరోపించారు.



మోడీది ఏపీపై సవతి తల్లి ప్రేమ అంటూ ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మండిపడ్డారు. ఉత్తరాది రాష్ట్రాల్లో ప్రకృతి విలయాలకు వెంటనే జాతీయ విపత్తులుగా ప్రకటించుకునే ప్రధాని రాష్ట్రంపై మిగతా 2లో

## మూడు నెలల్లో ప్రభుత్వం కూలిపోతుందంటున్నారు



- ముస్లిం ఓట్ల కోసమే అజారుద్దీన్‌కు మంత్రి పదవి ఇవ్వాలనుకుంటున్నారన్న అరుణ
- కాంగ్రెస్ ఓటు బ్యాంకు రాజకీయాలను తిప్పికొట్టాలని వ్యాఖ్య
- ఆరు గ్యారెంటీల అమలులో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శ

కాంగ్రెస్ పార్టీ ఓటు బ్యాంకు రాజకీయాలకు పాల్పడుతోందని, జూబ్లీహిల్స్‌లో ముస్లిం ఓటర్లను ఆకర్షించేందుకే మాజీ క్రికెటర్ అజారుద్దీన్‌ను మంత్రివర్గంలోకి తీసుకునేందుకు ప్రయత్నిస్తోందని బీజేపీ ఎంపీ డీకే అరుణ తీవ్ర ఆరోపణలు చేశారు. జూబ్లీహిల్స్‌లో ఓటమి భయం మిగతా 2లో

## గోదావరి జలాల ఎత్తిపోతలపై మౌనమెందుకు

రాష్ట్రంలోని మల్లన్న సాగర్ కు గోదావరి జలాల ఎత్తిపోతలపై రగడ కొనసాగుతోంది.
ఈ నేపథ్యంలోనే జాగృతి జనం బాట యాత్రలో ఉన్న తెలంగాణ జగృతి వ్యవస్థాపకురాలు, మాజీ ఎంపీ కల్వకుంట్ల కవిత సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ట్విట్టర్ వేదికగా కీలక వ్యాఖ్యలు చేవారు.
మల్లన్న సాగర్‌కు గోదావరి జలాల ఎత్తిపోతలపై ప్రభుత్వం ఎందుకు మౌనంగా ఉందో అర్థం కావడం లేదన్నారు.



రాష్ట్రంలోని మల్లన్న సాగర్ కు గోదావరి జలాల ఎత్తిపోతలపై రగడ కొనసాగుతోంది. ఈ నేపథ్యంలోనే జాగృతి జనం బాట యాత్రలో ఉన్న తెలంగాణ జగృతి వ్యవస్థాప కురాలు, మాజీ ఎంపీ కల్వకుంట్ల కవిత సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ట్విట్టర్ వేదికగా కీలక వ్యాఖ్యలు చేవారు.మల్లన్న సాగర్‌కు గోదావరి జలాల ఎత్తిపోతలపై ప్రభుత్వం ఎందుకు మౌనంగా ఉందో అర్థం కావడం లేదన్నారు. సముద్రంలోకి మిగతా 2లో

## ప్రతీ ఒక్క అధికారి ఫీల్డ్‌లోనే ఉండాలి.

**అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు**

**జనజీవనానికి ఆటంకం లేకుండా చూడండి**

**పత్తి, ధాన్యం విక్రయ కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు చేయాలి**

**అధికారులు అప్రమత్తంగా ఉండాలి**

మొంథా తుపాను నేపథ్యంలో అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశం

రైలు ప్రయాణికులకు ఇబ్బందుల్లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలి

హైదరాబాద్, ఉమ్మడి ఖమ్మం, వరంగల్, నల్లగొండ జిల్లాల్లో అధిక ప్రభావం

మొంథా తుపాను ప్రభావంతో రాష్ట్ర వ్యాప్తంగా ఆయా జిల్లాల్లో ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి.

దీంతో భారీగా పంట, ఆస్తి నష్టం వాటిల్లింది.

ఈ నేపథ్యంలోనే తుపాను ప్రభావిత జిల్లాల కలెక్టర్లు, ఉన్నతాధికారులతో ఇవాళ సీఎం రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

ఈ సమావేశంలో మంత్రులు తుమ్మల నాగేశ్వర్ రావు, పొన్నం ప్రభాకర్, ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, కొండా సురేఖ, వాకిటి శ్రీహరి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శేషాద్రి, సెక్రటరీ వేముల శ్రీనివాసులు, డీజీపీ శివధర్ రెడ్డి, ఎండీ అశోక్ రెడ్డి, తుఫాన్ ప్రభావిత జిల్లాల కలెక్టర్లు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

తుపాను ప్రభావిత ప్రాంతాల్లో ధాన్యం సేకరణ కేంద్రాల వద్ద క్షేత్ర స్థాయిలో తీసుకోవాల్సిన చర్యలపై పౌర సరఫరాల విభాగం ఎప్పటికప్పుడు కలెక్టర్లకు తగిన సూచనలు చేయాలన్నారు.

ధాన్యం సేకరణకు అత్యంత ప్రాధాన్యతనివ్వాలని సూచించారు.

ప్రతీ కొనుగోలు కేంద్రానికి మండల స్థాయి అధికారిని ప్రత్యేక అధికారిగా నియమించి వారికి బాధ్యతలు అప్పగించాలన్నారు.



మొంథా తుపాను ప్రభావంతో రాష్ట్ర వ్యాప్తంగా ఆయా జిల్లాల్లో ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. దీంతో భారీగా పంట, ఆస్తి నష్టం వాటిల్లింది. ఈ నేపథ్యంలోనే తుపాను ప్రభావిత జిల్లాల కలెక్టర్లు, ఉన్నతాధికారులతో మిగతా 2లో

## పారదర్శకత, జవాబుదారీతనం పెంచేందుకే ఈ చర్యలు



- దేశంలోని ప్రధాన రహదారులపై క్యూఆర్ కోడ్‌ల ఏర్పాటు
- స్కాన్ చేస్తే కాంట్రాక్టర్, బడ్జెట్, గడువు వివరాలు వెల్లడి
- రోడ్లు బాగోకపోతే తిట్లన్నీ నాకేనా అంటూ గడ్కరీ వ్యాఖ్య

దేశంలో రోడ్ల నిర్మాణంలో పారదర్శకత, జవాబుదారీతనం పెంచే దిశగా కేంద్ర ప్రభుత్వం ఓ వినూత్న ప్రతిపాదనను సిద్ధం చేస్తోంది. మిగతా 2లో

## అప్పటికి ఇప్పటికి తేడా ఇదే



- మొంథా తుపాన్ బాధితులకు ప్రభుత్వ సాయంపై విమర్శలు
- కూటమి ప్రభుత్వంపై యర్రగొండపాలెం ఎమ్మెల్యే అసంతృప్తి
- జగన్ హయాంతో పోలుస్తూ తాటిపర్తి చంద్రశేఖర్ ట్వీట్
- ప్రస్తుత సాయం చాలా తక్కువంటూ ఆరోపణ
- ప్రభుత్వం అందిస్తున్న సాయాన్ని వివరించిన పవన్ కల్యాణ్ మిగతా 2లో

## ముందస్తు చర్యలతో నష్టం తగ్గింది

**గ్రామాల్లో సూపర్ శానిటేషన్**

**రహదారులను పునరుద్ధరించాలి**

**నీటి సరఫరా ఇబ్బందులు తొలగించాలి**

జిల్లాలోని అవనిగడ్డ నియోజకవర్గంలో మొంథా తుపాను ప్రభావిత ప్రాంతాల్లో ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పర్యటన కొనసాగుతోంది.

పంట నష్టపోయిన రైతులను పరామర్శించారు.

మొంథా తుపాను ప్రభావంతో జిల్లా వ్యాప్తంగా పంట నష్టంపై ఏర్పాటు చేసిన ఫొటో ప్రదర్శనను తిలకించారు.

ముందస్తుగా తీసుకున్న చర్యలతో నష్ట నివారణ కొంత వరకు తగ్గించామన్నారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు ముందు చూపు కారణంగా చాలా జాగ్రత్తలు తీసుకున్నామని చెప్పారు.

ప్రజలకు ఎలర్ట్ మెసేజ్‌లు కూడా పంపామని..

పంచాయతీ రాజ్ శాఖ పరిధిలో బాగా నష్టం జరిగిందని వెల్లడించారు

అన్ని జిల్లాల కలెక్టర్‌లు, ప్రభుత్వ యంత్రాంగం బాగా పని చేసిందని కొనియాడారు.

మొంథా తుపాను ప్రభావంతో 46 వేల హెక్టార్లలో వరి, 14 వేల హెక్టార్లలో ఉద్యానవన పంటలు దెబ్బ తిన్నాయని వెల్లడించారు.

చెట్టు మీద పడి కోయ సుబ్బారావు అనే వ్యక్తి చనిపోవడం బాధాకరమన్నారు.



జిల్లాలోని అవనిగడ్డ నియోజక వర్గంలో మొంథా తుపాను ప్రభావిత ప్రాంతాల్లో పంట నష్టంపై వివరాలు వారిని అడిగి తెలుసుకున్నారు. నష్టపోయిన రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని పవన్ కల్యాణ్ వారికి హామీ ఇచ్చారు.మొంథా తుఫానును సమర్థంగా ఎదుర్కొన్నామని, ఇప్పుడు తుఫాను అనంతర చర్యలు అత్యంత కీలకమైనవని.. పక్కా ప్రణాళికలతో గ్రామాల్లో ఉపశమన చర్యలు చేపట్టాలని ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ అధికారులను ఆదేశించారు. మిగతా 2లో

## డైవర్షన్ కోసమే వైసీపీ కుట్ర



- తనను లక్ష్యంగా చేసుకుని వైసీపీ చేస్తున్న ఆరోపణలను మడకశిర ఎమ్మెల్యే, టీటీడీ పాలక మండలి సభ్యుడు ఎంఎస్ రాజు అమరావతిలో ఖండించారు.
- భగవద్గీతను తాను అవమానపరిచినట్లు వైసీపీ అసత్య ప్రచారం చేస్తుందని మండిపడ్డారు.

తనను లక్ష్యంగా చేసుకుని వైసీపీ చేస్తున్న ఆరోపణలను మడకశిర ఎమ్మెల్యే, టీటీడీ పాలక మండలి సభ్యుడు ఎంఎస్ రాజు అమరావతిలో ఖండించారు. భగవద్గీతను తాను అవమానపరిచినట్లు వైసీపీ అసత్య ప్రచారం చేస్తుందని మండిపడ్డారు. మిగతా 2లో

## మోదీ చాలా కఠినమైన వ్యక్తి: ట్రంప్

భాగంగా దక్షిణ కొరియా లో మీడియాతో మాట్లాడుతూ, భారత్-పాకిస్థాన్ సంబంధాలు, వాణిజ్య ఒప్పందం, మోదీ వ్యక్తిత్వం గురించి వ్యాఖ్యానించారు. భారత్‌తో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న వాణిజ్య ఒప్పందంపై త్వరలోనే సంతకాలు చేస్తామని ప్రకటించారు. ఇదే సందర్భంలో భారత్-పాకిస్థాన్ మధ్య యుద్ధాన్ని తానే ఆపానని, అందుకు మోదీ కఠిన వైఖరే కారణమని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'భారత్, పాకిస్థాన్‌ల విషయానికొస్తే నేను భారత్‌తో వాణిజ్య ఒప్పందం చేసుకుంటున్నాను. నాకు ప్రధాని మోదీ పై గొప్ప గౌరవం, ప్రేమ ఉన్నాయి. మా మధ్య మంచి సంబంధాలు ఉన్నాయి' అని ట్రంప్ పేర్కొన్నారు. భారత్-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు పెరిగినప్పుడు తాను మోదీకి ఫోన్ చేసి, 'మీరు పాకిస్థాన్‌తో యుద్ధం ప్రారంభిస్తే మేం మీతో వాణిజ్య ఒప్పందం చేసుకోలేం'అని చెప్పినట్లు ట్రంప్ గుర్తుచేసుకున్నారు. 'మోదీ చూడటానికి మంచి వ్యక్తి అయినా, ఆయన చాలా కఠినమైనవారు. యుద్ధం చేసి తీరుతామన్నారు. అయితే నా మాటలు విన్న రెండు రోజులకే మోదీ, షెరీఫ్ నాతో మాట్లాడి యుద్ధాన్ని ఆపేశారు' అని ట్రంప్ వివరించారు.

### అమెరికా నుంచి సోయాబీన్స్ కొనుగోళ్లను వెంటనే ప్రారంభిస్తాం

సమావేశం ఫలప్రదమైంది. ఈ భేటీ అమెరికా-చైనా సంబంధాలలో ఒక 'అద్భుతమైన కొత్త ఆరంభం' అని ట్రంప్ అభివర్ణించారు. చర్చల అనంతరం చైనాపై సుంకాలను 10 శాతం తగ్గిస్తున్నట్లు సంచలన ప్రకటన చేశారు. దీంతో పాటు పలు కీలక వాణిజ్య ఒప్పందాలు కుదిరినట్లు వెల్లడించారు. దక్షిణ కొరియాలోని బుసాన్ నగరంలో ఇరు నేతలు దాదాపు రెండు గంటల పాటు రహస్యంగా చర్చలు జరిపారు. అనంతరం ట్రంప్ మీడియాతో మాట్లాడుతూ "ఇది ఒక అద్భుతమైన సమావేశం. ఎన్నో కీలక నిర్ణయాలు తీసుకున్నాం. ముఖ్యమైన అంశాలపై కుదిరిన ఒప్పందాలను త్వరలోనే అధికారికంగా ప్రకటిస్తాం" అని తెలిపారు. చైనా ఉత్పత్తులపై ప్రస్తుతం ఉన్న 57 శాతం సుంకాన్ని 47 శాతానికి తగ్గిస్తున్నట్లు ఆయన ప్రకటించారు. ఇది తమ సద్భావనకు నిదర్శనమని పేర్కొన్నారు. ఈ సమావేశంలో అత్యంత కీలకమైన పురోగతి రేర్ ఎర్త్స్ విషయంలో లభించింది. హైటెక్ తయారీ, రక్షణ పరికరాలకు అవసరమైన ఈ కీలక ఖనిజాల ఎగుమతులపై ఉన్న అడ్డంకులన్నీ తొలగిపోయాయని ట్రంప్ స్పష్టం చేశారు.

## మూడు నెలల్లో ప్రభుత్వం కూలిపోతుందంటున్నారు

పట్టుకోవడం వల్లే కాంగ్రెస్ ఈ ఎత్తుగడ వేస్తోందని ఆమె విమర్శించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో మొత్తం 4 లక్షల ఓటర్లు ఉండగా, వారిలో లక్షకు పైగా ముస్లిం మైనారిటీ ఓటర్లు ఉన్నారని డీకే అరుణ తెలిపారు. ఈ ఓట్లను తమ వైపు తిప్పుకోవాలనే దురుద్దేశంతోనే కాంగ్రెస్ ఇప్పుడు అజారుద్దీన్‌కు మంత్రి పదవి ఇవ్వాలని చూస్తోందని ఆరోపించారు. మైనారిటీలు ఈ విషయాన్ని గ్రహించి కాంగ్రెస్ కుట్రలను తిప్పికొట్టాలని ఆమె పిలుపునిచ్చారు. తెలంగాణలో కాంగ్రెస్ పాలన గాడితప్పిందని, ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలులో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని డీకే అరుణ దుయ్యబట్టారు. "ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు ఓట్లు అడిగే హక్కు లేదు. దమ్ముంటే కాంగ్రెస్ నేతలు నాతో ప్రచారానికి రావాలి. వారి వైఫల్యాలను నేను నిరూపిస్తా" అని సవాల్ విసిరారు. రాష్ట్ర ఖజానాను కొల్లగొట్టేలా కాంగ్రెస్ పాలన సాగుతోందని, ముఖ్యమంత్రి నుంచి మంత్రుల వరకు అందరూ దోచుకోవడం, పంచుకోవడంలోనే మునిగిపోయారని ఘాటు విమర్శలు చేశారు. మంత్రుల మధ్య పంపకాల పంచాయితీలు నడుస్తున్నాయని, ఈ విషయాలను ప్రజలు గమనిస్తున్నారన్నారు. "ఇంకో మూడు నెలల్లో ఈ ప్రభుత్వం కూలిపోతుందని కాంగ్రెస్ ఎమ్మెల్యేలే అంటున్నారు. దేవుళ్లపై ఒట్లు వేసి హామీలిచ్చి, ఇప్పుడు చేతులెత్తేశారు" అని ఎద్దేవా చేశారు. ఇటీవల కొందరు జర్నలిస్టులు కొడంగల్ - వికారాబాద్ రైల్వే లైన్‌ను రాష్ట్ర ప్రభుత్వమే తెస్తున్నట్లు వార్తలు రాయడంపై ఆమె స్పందించారు.

### పారదర్శకత, జవాబుదారీతనం పెంచేందుకే ఈ చర్యలు

దేశవ్యాప్తంగా ఉన్న అన్ని ప్రధాన రహదారులపై క్యూఆర్ కోడ్‌లను ఏర్పాటు చేయాలని కేంద్ర రహదారులు, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ప్రతిపాదించారు. ఈ విధానం ద్వారా రోడ్డు నిర్మాణానికి సంబంధించిన పూర్తి సమాచారాన్ని ప్రజలకు అందుబాటులో ఉంచవచ్చని ఆయన తెలిపారు. ఢిల్లీలో జరిగిన 'స్మార్ట్ రోడ్ల భద్రత' అనే అంశంపై నిర్వహించిన సమావేశంలో గడ్కరీ ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "రోడ్లు సరిగా లేకపోతే అందరూ నన్నే నిందిస్తున్నారు. మొత్తం వ్యవస్థ చేసిన తప్పునకు నేను ఒక్కడినే ఎందుకు తిట్లు తినాలి? సోషల్ మీడియాలో వచ్చే ఆరోపణలకు ఎందుకు స్పందించాలి?" అంటూ ప్రశ్నించారు. ఈ సమస్యకు పరిష్కారంగానే రోడ్లపై క్యూఆర్ కోడ్‌లను ఏర్పాటు చేయాలనే ఆలోచన చేసినట్లు వివరించారు. ఈ క్యూఆర్ కోడ్‌ను పౌరులు తమ ఫోన్‌తో స్కాన్ చేస్తే చాలు.. ఆ రహదారి నిర్మాణానికి సంబంధించిన పూర్తి వివరాలు కనిపిస్తాయి. ప్రాజెక్టును చేపట్టిన కాంట్రాక్టర్లు, ఇంజినీర్లు, నిర్మాణానికి మంజూరైన బడ్జెట్, పూర్తి చేయాల్సిన గడువు, నిర్వహణ బాధ్యతలు వంటి కీలక సమాచారం అందులో ఉంటుంది. అంతేకాదు, సంబంధిత అధికారుల ఫొటోలు, ఫోన్ నంబర్లు సహా వివరాలు ఉంటాయని గడ్కరీ స్పష్టం చేశారు. ఈ విధానం వల్ల ఏదైనా రోడ్డు నాణ్యత సరిగా లేకపోయినా, గుంతలు పడినా ప్రజలు నేరుగా సంబంధిత కాంట్రాక్టర్ లేదా అధికారిని ప్రశ్నించే అవకాశం ఉంటుందని ఆయన అన్నారు. రోడ్ల నిర్మాణంలో అవినీతికి పాల్పడే అధికారులకు ప్రజలే తగిన బుద్ధి చెబుతారని, ఇది వ్యవస్థలో జవాబుదారీతనాన్ని పెంచుతుందని గడ్కరీ అభిప్రాయపడ్డారు

## డైవర్షన్ కోసమే వైసీపీ కుట్ర

రాజ్యాంగం వల్ల దళితుల జీవిత ప్రమాణాలు మెరుగుపడ్డాయని తాను వ్యాఖ్యానించానని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. మొంథా తుపాన్ ప్రభావంతో ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్నసేవలను డైవర్ట్ చేసేందుకే వైసీపీ ఈ తరహా కుట్రకు తెర తీసిందంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను దళిత హిందువునని.. కానీ భూమన కరుణాకర్ రెడ్డిలాగా ఇంట్లో ఒక మతం, బయట పదవుల కోసం మరో మతం ఆచరించే వ్యక్తిని కాదంటూ ఎమ్మెల్యే ఎంఎస్ రాజు స్పష్టం చేశారు. అయినా తాను చేసిన వ్యాఖ్యలకు హిందువుల మనోభావాలు దెబ్బతిని ఉంటే ఒక హిందూ సోదరుడిగా అందరికీ క్షమాపణలు చెబుతున్నానని ఆయన ప్రకటించారు. టీడీపీ ఎమ్మెల్యే, టీటీడీ బోర్డ్ సభ్యుడు ఎంఎస్ రాజు తాజాగా అనంతపురంలో జరిగిన ఒక కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భగవద్గీతపై ఆయన వ్యాఖ్యలు చేశారంటూ వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఈ నేపథ్యంలో ఎంఎస్ రాజు బహిరంగ క్షమాపణలు చెప్పాలంటూ డిమాండ్లు అధికమయ్యాయి.

## అప్పటికి ఇప్పటికి తేడా ఇదే

మొంథా తుపాన్ ఏపీని అతలాకుతలం చేస్తున్న వేళ, ప్రభుత్వం ప్రకటించిన సహాయక చర్యలపై రాజకీయ విమర్శలు మొదలయ్యాయి. గత వైసీపీ ప్రభుత్వంతో పోలిస్తే, ప్రస్తుత కూటమి ప్రభుత్వం అందిస్తున్న సాయం చాలా తక్కువగా ఉందంటూ ప్రకాశం జిల్లా యర్రగొండపాలెం వైసీపీ ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ఆరోపించారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదికగా రెండు ప్రభుత్వాల హయాంలో అందించిన సాయాన్ని పోలుస్తూ ఓ పోస్ట్ పెట్టారు. "వరదల సమయంలో వైఎస్ జగన్ సీఎంగా ఉంటే రూ.2,000-రూ.3,000 నగదుతో పాటు రేషన్ కిట్, ఇంటి నష్టం: రూ. 10,000-రూ.1,20,000, పంట నష్టం: రూ.5,000-రూ.10,000(ఎకరానికి), మనిషి చనిపోతే రూ. 5,00,000 సహాయం ఇంటి తలుపువద్దకే వచ్చేది. కానీ, ఇప్పుడు చంద్రబాబు ఉన్నందున ఒక్కరికి రూ.1,000, కుటుంబానికి రూ.3,000 ఇస్తున్నారని" ఆయన తన ట్వీట్‌లో పేర్కొన్నారు. అయితే, కూటమి ప్రభుత్వం ప్రకటించిన వివరాల ప్రకారం.. తుపాన్ ప్రభావిత ప్రాంతాల్లోని పునరావాస కేంద్రాలకు తరలించిన కుటుంబాలకు రూ.3,000 చొప్పున ఆర్థిక సాయం అందించాలని నిర్ణయించారు. కుటుంబంలో ఒక్కరే ఉంటే రూ.1,000 ఇవ్వాలని ఆదేశించారు. బాధితులు తమ ఇళ్లకు తిరిగి వెళ్లే సమయంలో ఈ మొత్తాన్ని అందజేయాలని కలెక్టర్లకు సూచించారు.

### తుఫాన్ కారణంగా ఏపీలో భారీగా నష్టం జరిగింది

రెండు తెలుగు రాష్ట్రాలలో మొంథా తుఫాన్ ప్రళయం సృష్టిస్తున్న సంగతి తెలిసిందే. ముఖ్యంగా ఏపీలో ఈ తుఫాన్ ఎఫెక్ట్ స్పష్టంగా కనిపిస్తోంది. ఈ తుఫాన్ కారణంగా చాలా మంది రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఈ నేపథ్యంలో రైతులకు పెద్దన్నగా చంద్రబాబు కూటమి ప్రభుత్వం నిలుస్తోంది. ఇందులో భాగంగానే ఏపీ మంత్రి గొట్టిపాటి రవికుమార్.. బాపట్ల జిల్లాలో పర్యటించారు. వరద ప్రభావాన్ని అంచనా వేశారు. అన్నంబొట్లవారిపాలెం, పర్చూరు ప్రాంతాల్లో పొంగుతున్న వాగులను కూడా పరిశీలించారు మంత్రి గొట్టిపాటి. ఈ సందర్భంగా నిల్వగా ఉంచిన పొగాకు పరిశీలన చేశారు. అనంతరం ఏపీ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ.. తుఫాన్ కారణంగా ఏపీలో భారీగా నష్టం జరిగిందని పేర్కొన్నారు. మచిలీపట్నం నుంచి ప్రకాశం జిల్లా వరకు వాగుల ఉధృతి కారణంగా పంటలు తీవ్రంగా నష్టపోయాయని గుర్తు చేశారు. తడిసిన పొగాకును ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని భరోసా కల్పించారు. నష్టపోయిన ప్రతి రైతును ఆదుకుంటామని హామీ ఇచ్చారు ఏపీ మంత్రి గొట్టిపాటి. అలాగే 24 గంటల్లోనే విద్యుత్ స్తంభాల పునరుద్ధరణ పనులను చేస్తామని ప్రకటన చేశారు. ఇవాళ సాయంత్రంలోగా వ్యవసాయ కనెక్షన్స్ కూడా పునరుద్ధరిస్తామని వెల్లడించారు.

## సీఎం రేవంత్ సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడమే లక్ష్యం

హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేయబోయే రోడ్ షో, కార్నర్ మీటింగ్స్ ఏర్పాట్లపై మంత్రులు తుమ్మల నాగేశ్వర రావు, వాకిటి శ్రీహరి సమీక్ష చేశారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచారంలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొనే సభ/రోడ్‌షోను విజయవంతం చేయడానికి స్థానిక నేతలతో కలిసి ఏర్పాట్లపై కసరత్తు చేశారు. సీఎం పర్యటనలో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా, ట్రాఫిక్ అంతరాయాలు లేకుండా పర్యటన మార్గాన్ని భద్రతా సిబ్బందితో పూర్తి సమన్వయం చేసుకోవాని సూచించారు. సభా స్థలం వద్ద మరియు రోడ్‌షో మార్గంలో పటిష్టమైన బందోబస్తుకు చర్యలు చేపట్టాలని దిశానిర్దేశం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సందేశాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు, వెంగళ్రావు నగర్ డివిజన్ (వారి ఇన్‌ఛార్జ్ ప్రాంతం) నుండి పెద్ద ఎత్తున ప్రజలను, పార్టీ శ్రేణులను సభకు తరలించడానికి ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రజాస్వామ్య పండుగలా జరిగే ఈ ప్రచార కార్యక్రమంలో ప్రజలంతా పెద్ద సంఖ్యలో పాల్గొనాలని మంత్రి తుమ్మల కోరారు.

# ప్రతీ ఒక్క అధికారి ఫీల్డ్‌లోనే ఉండాలి.

సీఎం రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రులు తుమ్మల నాగేశ్వర్ రావు, పొన్నం ప్రభాకర్, ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, కొండా సురేఖ, వాకిటి శ్రీహరి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శేషాద్రి, సెక్రటరీ వేముల శ్రీనివాసులు, డీజీపీ శివధర్ రెడ్డి, ఎండీ అశోక్ రెడ్డి, తుఫాన్ ప్రభావిత జిల్లాల కలెక్టర్లు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో ధాన్యం సేకరణ కేంద్రాల వద్ద క్షేత్ర స్థాయిలో తీసుకోవాల్సిన చర్యలపై పౌర సరఫరాల విభాగం ఎప్పటికప్పుడు కలెక్టర్లకు తగిన సూచనలు చేయాలన్నారు. ధాన్యం సేకరణకు అత్యంత ప్రాధాన్యతనివ్వాలని సూచించారు. ప్రతీ కొనుగోలు కేంద్రానికి మండల స్థాయి అధికారిని ప్రత్యేక అధికారిగా నియమించి వారికి బాధ్యతలు అప్పగించాలన్నారు. అవసరమైన చోట ధాన్యాన్ని దగ్గరలోని ఫంక్షన్ హాళ్లకు తరలించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రం నుంచి 24 గంటల పరిస్థితిపై ప్రతి రోజూ కలెక్టర్‌కు రిపోర్ట్ అందజేయాలన్నారు. రిపోర్ట్ ఇవ్వకుండా నిర్లక్ష్యం వహించే అధికారులపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతీ ఒక్క అధికారి ఫీల్డ్‌లో ఉండాల్సిందేనని, జిల్లా కలెక్టర్, ఎస్పీలు సంయుక్తంగా ఒక మానిటరింగ్ సెంటర్ ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. దెబ్బతిన్న రోడ్ల పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ.. ట్రాఫిక్‌ను డైవర్ట్ చేయాలన్నారు. చెరువులు, వాగులు, మేజర్, మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టులు, లో లెవల్ కల్వర్టుల దగ్గర పరిస్థితులను గుర్తించి స్థానికులను ముందే అలర్ట్ చేయాలని సీఎం రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్‌లో స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అనంతరం ఆయన కాసేపట్లో తుపాను ప్రభావిత ప్రాంతాల్లో పరిస్థితిని సమీక్షించేందుకు మంత్రులతో కలిసి ఏరియల్ సర్వేకు బయలుదేరనున్నారు. మొంథా తుపాను ప్రభావంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను బుధవారం ఆరా తీశారు. వరి కోతల సమయం,.. పలుచోట్ల కళ్లాల్లో ధాన్యం ఆరబోసిన నేపథ్యంలో ఎటువంటి నష్టం వాటిల్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ధాన్యం, పత్తి కొనుగోలు కేంద్రాల్లోనూ తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. మొంథా ప్రభావం ఉమ్మడి ఖమ్మం, వరంగల్, నల్లగొండ జిల్లాల్లో అధికంగా ఉండటం.. హైదరాబాద్ సహా ఇతర జిల్లాల్లోనూ భారీ వర్షాలు కురుస్తుండటంతో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సీఎం నిర్దేశించారు.

మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ జంక్షన్‌లో గోల్కొండ ఎక్స్‌ప్రెస్, గుండ్రాతిమడుగు స్టేషన్‌లో కోణార్క్ ఎక్స్‌ప్రెస్ నిలిచిపోవడం.. పలు రైళ్లను దక్షిణ మధ్య రైల్వే అధికారులు దారి మళ్లించిన నేపథ్యంలో ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని చెప్పారు. మొంథా ప్రభావం ఎక్కువగా ఉన్న జిల్లాల్లో ఎస్‌డీఆర్ఎఫ్, ఎన్‌డీఆర్ఎఫ్ బృందాలు సమన్వయం చేసుకోవాలని.. జిల్లా కలెక్టర్లు మార్గదర్శకత్వం వహించాలని సూచించారు. వాగులు, వంకలు పొంగే ప్రమాదం ఉన్నందున జిల్లా అధికారులు అప్రమత్తంగా ఉండాలని, లోతట్టు ప్రాంతాల్లోని కుటుంబాలను సహాయక శిబిరాలకు తరలించాలని చెప్పారు.

నీటిమట్టాలను పరిశీలించండి

నీటిపారుదల శాఖ అధికారులు, సిబ్బంది రిజర్వాయర్లు, చెరువులు, కుంటల నీటి మట్టాన్ని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ నీటి విడుదలపై ముందుగానే కలెక్టర్లు, క్షేత్ర స్థాయి సిబ్బందికి సమాచారం ఇవ్వాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. పూర్తిగా నిండిన చెరువులు, రిజర్వాయర్ల వద్ద ఇసుక బస్తాలను ముందుగానే సిద్ధంగా ఉంచాలని చెప్పారు. రోడ్లపై నీరు నిలిచిన ప్రాంతాల్లో, లోలెవల్ బ్రిడ్జిలు, కాజ్‌వేలపై నుంచి రాకపోకలు పూర్తిగా నిషేధించాలన్నారు. పోలీసులు, రెవెన్యూ అధికారులు వాటి సమీపంలో బారికేడ్లు ఏర్పాటు చేసి పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. తుపాను ప్రభావంతో వర్షపు నీరు నిల్వ ఉండి దోమలు, ఇతర క్రిమికీటకాలు విజృంభించి అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉన్నందున పురపాలక, గ్రామాల పారిశుధ్య సిబ్బంది ఎప్పటికప్పుడు పారిశుధ్య పనులు చేపట్టాలని ముఖ్యమంత్రి సూచించారు. వైద్యారోగ్య శాఖ తగినన్ని మందులను అందుబాటులో ఉంచుకోవాలని, అవసరమైన చోట్ల వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని చెప్పారు. ప్రాణ, ఆస్తి నష్టం, పశు నష్టం జరగకుండా జాగ్రత్తలు వహించాలన్నారు. రెవెన్యూ, విద్యుత్, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ, వైద్యారోగ్య, పోలీస్, అగ్నిమాపక శాఖలు, ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది సమన్వయంతో సాగాలని చెప్పారు. హైదరాబాద్‌లో ప్రజల నుంచి వచ్చే వినతులకు జీహెచ్ఎంసీ, హైడ్రా, ఎస్డీఆర్ఎఫ్, అగ్నిమాపక శాఖ సిబ్బంది తక్షణమే స్పందించాలని రేవంత్ రెడ్డి ఆదేశించారు. రెండేళ్లుగా మైనార్టీకి మంత్రి పదవి గుర్తు రాలేదగడ్డి తినడ%"కి కాంగ్రె%స్ రెడీ. మోదీ కేంద్రగస్ ప్రభుత్వం మూడు నెలే -ంటదc ఆ పార్టీ మంత్రు ఎమ్మెల్యేలే అంటున్నారు. కాంగ్రెస్ మంత్రు, ఎమ్మెల్యేలే ప్రభుత్వంపై అసంతృప్తితో -న్నారు బీజేపీ తప్పక%"ం%డా జూబ్లీహిల్స్‌లో గెస్తుంది' అ%" %స్పష్టం చేశారు. మొంథా తుఫాన్‌తో రైతులు నష్టపోకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. వరికోతల సమయమైనందున.. మొంథా తుఫాన్‌తో రైతులు నష్టపోకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. వరికోతల సమయమైనందున.. పలుచోట్ల రైతులు ధాన్యం ఆరబోశారని, వారికి నష్టం వాటిల్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ధాన్యం, పత్తి కొనుగోలు కేంద్రాల్లో తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. రాష్ట్రంలో తుఫాన్ తీవ్రతపై బుధవారం సీఎం ఆరా తీశారు. హైదరాబాద్ సహా ఉమ్మడి ఖమ్మం, వరంగల్, నల్లగొండ జిల్లాల్లో తుఫాన్ తీవ్రత అధికంగా ఉందని, అన్ని శాఖల అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎస్‌డీఆర్ఎఫ్, ఎన్‌డీఆర్ఎఫ బృందాలు సమన్వయం చేసుకోవాలని, కలెక్టర్లు ఆయా బృందాలకు తగిన మార్గదర్శకత్వం వహించాలని అన్నారు. వాగులు, వంకలు పొంగే ప్రమాదం ఉన్నందున లోతట్టు ప్రాంతాల్లో నివాసముండే కుటుంబాలను సహాయ శిబిరాలకు తరలించాలన్నారు. నీటిపారుదల శాఖ అధికారులు జలాశయాలు, చెరువులు, కుంటల్లో నీటి మట్టాన్ని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ కలెక్టర్లకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం..

తుఫాన్ ప్రభావంతో వర్షపునీరు నిల్వ ఉండి అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉన్నందున పురపాలక, పంచాయతీరాజ్ శాఖ అధికారులు పారిశుధ్య పనులు చేపట్టాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. వైద్య ఆరోగ్యశాఖ అత్యవసర మందులను అందుబాటులో ఉంచుకోవాలని, అవసరమైన చోట్ల వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రాణనష్టం, ఆస్తినష్టం, పశు సంపద కోల్పోకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. హైదరాబాద్ నగరంలో ప్రజల నుంచి వచ్చే వినతులకు జీహెచ్ఎంసీ, హైడ్రా, ఎస్డీఆర్ఎఫ్, అగ్నిమాపక శాఖ సిబ్బంది తక్షణమే స్పందించాలన్నారు. కాగా, రాష్ట్రంలో ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నందున జనజీవనానికి ఆటంకాలు లేకుండా తక్షణ చర్యలు చేపట్టాలని రెవెన్యూ, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, కామారెడ్డి, సిద్దిపేట, ఉమ్మడి వరంగల్, యాదాద్రి భువనగిరి, మెదక్, మేడ్చల్, పెద్దపల్లి జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో రెవెన్యూ యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలన్నారు. మొంథా తుఫాన్ నేపథ్యంలో బుధవారం విపత్తుల నిర్వహణ శాఖ అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. భారీ వర్షాల ప్రభావిత జిల్లాల్లోని పరిస్థితిపై ఆరా తీశారు. లోతట్టు ప్రాంతాల్లో చేపట్టాల్సిన చర్యలపై ఆదేశాలు జారీ చేశారు.

# ముందస్తు చర్యలతో నష్టం తగ్గింది

ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పర్యటన కొనసాగుతోంది. పంట నష్టపోయిన రైతులను పరామర్శించారు. మొంథా తుపాను ప్రభావంతో జిల్లా వ్యాప్తంగా పంట నష్టంపై ఏర్పాటు చేసిన ఫొటో ప్రదర్శనను తిలకించారు. అనంతరం పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. ముందస్తుగా తీసుకున్న చర్యలతో నష్ట నివారణ కొంత వరకు తగ్గించామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ముందు చూపు కారణంగా చాలా జాగ్రత్తలు తీసుకున్నామని చెప్పారు. ప్రజలకు ఎలర్ట్ మెసేజ్‌లు కూడా పంపామని.. పంచాయతీ రాజ్ శాఖ పరిధిలో బాగా నష్టం జరిగిందని వెల్లడించారు. అన్ని జిల్లాల కలెక్టర్‌లు, ప్రభుత్వ యంత్రాంగం బాగా పని చేసిందని కొనియాడారు. మొంథా తుపాను ప్రభావంతో 46 వేల హెక్టార్లలో వరి, 14 వేల హెక్టార్లలో ఉద్యానవన పంటలు దెబ్బ తిన్నాయని వెల్లడించారు. చెట్టు మీద పడి కోయ సుబ్బారావు అనే వ్యక్తి చనిపోవడం బాధాకరమన్నారు. తుపాను ప్రభావిత ప్రాంతాల ప్రజలకు బియ్యం ఉచితంగా ఇస్తున్నామని తెలిపారు. పునరావాస కేంద్రాల్లో అన్ని సదుపాయాలు కల్పించామన్నారు. ఇళ్లకు వెళ్లే సమయంలో కూడా ఒక్కో కుటుంబానికి మూడు వేల రూపాయలు ఇస్తున్నామని చెప్పారు. డ్రైన్ల పూడికతీతల ద్వారా నీరు నిల్వ లేకుండా చేశామన్నారు. ముందస్తుగా తీసుకున్న చర్యల వల్ల నేడు నష్టం చాలా వరకు తగ్గిందని డిప్యూటీ సీఎం తెలిపారు. ఆక్వా రైతుల ఇబ్బందులు తన దృష్టి కి వచ్చాయని.. సీఎం చంద్రబాబుతో మాట్లాడి పరిష్కారం కోసం కృషి చేస్తామని స్పష్టం చేశారు. గ్రామాల్లో రోడ్లు పాడైతే యుద్ధ ప్రాతిపదికన పనులు చేస్తామన్నారు. రెండు రోజుల్లో మొత్తం చెత్తను క్లీన్ చేసేలా వేలాది మంది సిబ్బంది పని చేస్తున్నారని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. మొంథా తుపాను కారణంగా ఆంధ్రప్రదేశ్ లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. వర్షాలు, వరదలకు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో పంటపొలాలు దెబ్బతిన్నాయి. కోతకు వచ్చిన వరి పొలాలు నీటిపాలయ్యాయి. ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గురువారం కోడూరులో పర్యటించారు. వర్షాలకు దెబ్బతిన్న పంటపొలాలను స్వయంగా పరిశీలించారు. పంటపొలాల్లోకి దిగి వరి పంటను పరిశీలించి, రైతులతో మాట్లాడారు. పంట నష్టంపై వివరాలు వారిని అడిగి తెలుసుకున్నారు. నష్టపోయిన రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని పవన్ కళ్యాణ్ వారికి హామీ ఇచ్చారు. మొంథా తుఫానును సమర్థంగా ఎదుర్కొన్నామని, ఇప్పుడు తుఫాను అనంతర చర్యలు అత్యంత కీలకమైనవని.. పక్కా ప్రణాళికలతో గ్రామాల్లో ఉపశమన చర్యలు చేపట్టాలని ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. గ్రామాల్లో పారిశుధ్య, తాగునీటి సమస్యలు ఎదురుకాకుండా యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. "తీవ్రంగా దెబ్బతిన్న గ్రామాల్లో సూపర్ క్లోరినేషన్, సూపర్ శానిటేషన్ చేపట్టాలి. దెబ్బతిన్న రహదారులను ప్రాధాన్య ప్రకారం పునరుద్ధరించాలి. నీటి సరఫరాకు ఏవైనా ఇబ్బందులు ఉంటే ప్రత్యామ్నాయం చూడాలి. గ్రామాల్లో మొబైల్ శానిటేషన్ బృందాలను సిద్ధం చేయండి. 21,055 మంది పారిశుధ్య సిబ్బందిని బృందాలుగా ఏర్పాటు చేసి రంగంలోకి దింపండి. నీరు కలుషితంకాకుండా, వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. మళ్లీ సాధారణ పరిస్థితి వచ్చేవరకు గ్రామాల్లో నిరంతరం పారిశుధ్యం మెరుగుదలకు చర్యలు తీసుకోవాలి. జిల్లా పరిషత్ సీఈవోలు, జిల్లా పరిషత్ చైర్మన్లు ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు అందుబాటులో ఉండి పరిస్థితిని చక్కదిద్దాలి. అధికారులు ప్రతి జిల్లాలో కంట్రోల్‌రూమ్ ఏర్పాటు చేసుకుని పనులను సమన్వయం చేసుకోవాలి." అని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. తుఫాను ప్రభావంతో గ్రామీణ ప్రాంతాల్లో భారీగా నష్టం వాటిల్లిందని పవన్ తెలిపారు.

# క్లస్టర్ల ఆధారంగా నైపుణ్య శిక్షణ

అవసరమైన నైపుణ్య శిక్షణ అందించేలా కార్యాచరణ చేపట్టినట్టు మంత్రి లోకేశ్ ముఖ్యమంత్రికి తెలిపారు. మొత్తం 15 క్లస్టర్ల ద్వారా పరిశ్రమలకు మానవ వనరులను అందించాలన్న లక్ష్యంతో పని చేస్తున్నామని ముఖ్యమంత్రికి వివరించారు. ఈ విధానంపై ఆస్ట్రేలియాలో అధ్యయనం చేసి అమలు చేస్తున్నామన్నారు. దేశ విదేశాల్లో ఉద్యోగాలు ఎక్కడ లభిస్తున్నాయో అందరికీ తెలిసేలా నైపుణ్య పోర్టల్ అభివృద్ధి చేయడమే కాకుండా నైపుణ్య కల్పనలో దేశ, విదేశాలకు చెందిన సంస్థలను సంప్రదించాలని అధికారులకు ముఖ్యమంత్రి నిర్దేశించారు. విశ్వవిద్యాలయాలు, జాతీయ-అంతర్జాతీయ విద్యా సంస్థలతో భాగస్వామ్యాలు ఏర్పాటు చేసుకుంటే ఎక్కువ ప్రయోజనం కలుగుతుందని తెలిపారు. ప్రభుత్వం నుంచి ఏ లబ్ధి పొందకుండా నిరుద్యోగులుగా ఉన్నవారికి ప్రయోజనం చేకూర్చేలా 'నైపుణ్యం' పోర్టల్‌ను తీర్చిదిద్దాలన్నారు. అభ్యర్థులు ఏ రంగంలో తమకు ఉద్యోగం, ఉపాధి కావాలో ఆ అవకాశాన్ని పొందేలే వివరాలు పోర్టల్‌లో పొందుపరచాలని ముఖ్యమంత్రి సూచించారు. తుఫాన్ ప్రభావిత జిల్లాల అధికారులు మరో రెండ్రోజులు అప్రమత్తంగా ఉండాలని మంత్రి లోకేశ్ ఆదేశించారు. సహాయ చర్యలను వేగవంతం చేయాలన్నారు. బుధవారం సచివాలయం నుంచి ఆయా జిల్లాల కలెక్టర్లతో ఆయన టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. వర్షాలతో రహదారులపై పేరుకుపోయిన మట్టి, బురదను తొలగించేందుకు అగ్నిమాపక శాఖ సహకారంతో తగిన చర్యలు చేపట్టాలని, తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో గృహాలు, వాణిజ్య సముదాయాలకు పూర్తిస్థాయిలో విద్యుత్ సరఫరాను పునరుద్ధరించాలని సూచించారు. వర్షాలకు దెబ్బతిన్న పంటలను కాపాడేందుకు తగిన చర్యలు తీసుకోవడంతోపాటు పంట నష్టంపై ప్రాథమిక అంచనాలను వీలైనంత త్వరగా అంచనాలు రూపొందించాలని, దెబ్బతిన్న నిర్మాణాల వివరాలను నివేదించాలని కోరారు. వంతెనలు, కల్వర్టులను పర్యవేక్షించడంతోపాటు వర్షాల ధాటికి దెబ్బతిన్న చెరువులు, కుంటలు, కాల్వ గట్లను పటిష్ఠపరిచేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అంటువ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని.. పాముకాటుకు ఉపయోగించే యాంటీ వీనం ఔషధాలను అందుబాటులో ఉంచుకో వాలన్నారు. మొంథా తుఫాన్‌పై వరుసగా మూడో రోజు కూడా ఆర్టీజీఎస్ కేంద్రంలోనే ఉండి లోకేశ్ ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించారు. వివిధ జిల్లాల్లో తుఫాను అనంతర నష్టంపై ఉన్నతాధి,కారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ప్రధానంగా కోనసీమ, కృష్ణా, బాపట్ల, ఎన్టీఆర్, ప్రకాశం జిల్లాల్లోని పలు ప్రాంతా ల్లో విద్యుత్ సరఫరాకు తీవ్ర ఆటంకం కలిగిందని అధికారులు తెలిపారు.

# మోడీది ఏపీపై సవతి తల్లి ప్రేమ

మాత్రం మళ్లీ సవతి తల్లి ప్రేమను చూపిస్తున్నారని ఆరోపించారు. మెంథా తుఫాన్ దాటికి జనజీవనం అల్లకల్లోలం అయితే తమకే పట్టనట్టు చోద్యం చూస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రజల మద్దతుతో మూడో సారి గద్దెనెక్కిన మోడీ గారు ఆపద సమయంలో మొహం చాటేసి మరోసారి తీవ్ర అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. మెంథా తుఫాన్ కారణంగా రాష్ట్రంలో 20లక్షల ఎకరాలకు పైగా నీట మునిగాయని చెప్పారు. ఖరీఫ్ సీజన్ లో సాగైన పంటల్లో 30 శాతానికి పైగా పనికి రాకుండా పోయాయని వ్యాఖ్యానించారు. 10 లక్షల మంది రైతు కుటుంబాలు రోడ్డున పడ్డాయని తెలిపారు. రైతాంగానికి సంబంధించి భారీ నష్టం జరిగిందని చెప్పారు. మొంథా తుఫాన్ ను వెంటనే జాతీయ విపత్తుగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. పంట నష్టం అంచనా వేయడానికి వెంటనే జాతీయ బృందాలను పంపాలన్నారు. అంచనా నివేదికలొచ్చే లోపు రాష్ట్రానికి తక్షణ సహాయం కింద రూ.10 వేల కోట్లు ప్రకటించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వంలో పెద్దన్న పాత్ర పోషించే చంద్రబాబు.. రాష్ట్రానికిది ఆపద కాలం, రాష్ట్రంలో 20 లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగితే కేవలం 2.88 లక్షల ఎకరాల్లోనే నష్టం జరిగినట్లు తక్కువ చేయడం భావ్యం కాదని చెప్పారు. ఇది రైతులను కూటమి ప్రభుత్వం చేస్తున్న మోసమేనని వ్యాఖ్యానించారు. ఇది వెన్నుముక లాంటి రైతన్నకు అండగా నిలబడే సమయమని, పంటలతో పాటు ఆస్తి నష్టం అధికమేనని అన్నారు. సర్వం కోల్పోయిన వారి సంఖ్య లక్షల్లోనే ఉందని, మోడీ మోసాలు చూస్తూ ఇన్నాళ్లు మోకరిల్లిన సీఎం చంద్రబాబు ఇప్పుడైనా నోరు విప్పాలన్నారు. జాతీయ విపత్తుగా గుర్తించాలని డిమాండ్ చేయాలని చెప్పారు. జరిగిన నష్టానికి కేంద్రం నుంచి పెద్ద మొత్తంలో ఆర్థిక సహాయం తీసుకురావాలని, తుఫాను కారణంగా నష్టపోయిన ప్రతి కుటుంబాన్ని ఆదుకోవాలని చెప్పారు. రాష్ట్రంపై ప్రధాని మోదీ సవతి తల్లి ప్రేమను చూపిస్తున్నారని ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి విమర్శలు గుప్పించారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఉత్తరాదిన ప్రకృతి విలయాలకు వెంటనే జాతీయ విపత్తులుగా ప్రకటించుకునే ప్రధాని, మొంథా తుఫాన్ ధాటికి జనజీవనం అల్లకల్లోలం అయితే తమకేం పట్టనట్లు చోద్యం చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రజల మద్దతుతో మూడో సారి గద్దెనెక్కిన మోదీ, ఆపద సమయంలో మొహం చాటేసి మరోసారి తీవ్ర అన్యాయం చేస్తున్నారని అన్నారు. మొంథా తుఫాన్ రైతన్నకు అపార నష్టాన్ని, తీరని శోకాన్ని మిగిల్చిందని, రాష్ట్రంలో 20 లక్షల ఎకరాలకు పైగా నీట మునిగాయని, ఖరీఫ్ సీజన్‌లో సాగైన పంటల్లో 30 శాతం పనికి రాకుండా పోయాయని, 10 లక్షల మంది రైతు కుటుంబాలు రోడ్డున పడ్డాయని తెలిపారు. ఇది రాష్ట్ర రైతాంగానికి సంభవించిన మహా విపత్తు అని, రూ. 20వేల కోట్లకు పైగానే రైతులకు అపార నష్టం జరిగిందని వివరించారు. మొంథా తుఫాన్‌ను జాతీయ విపత్తుగా వెంటనే ప్రకటించాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. ప్రళయం మిగిల్చిన నష్టం అంచనాకు ప్రత్యేక బృందాలను రాష్ట్రానికి పంపాలని కోరారు. రాష్ట్రానికి ఇది ఆపద కాలమని.. 20 లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగితే.. కేవలం 2.88 లక్షల ఎకరాల్లోనే నష్టం జరిగినట్లు తక్కువ చేయడం భావ్యం కాదన్నారు.

# గోదావరి జలాల ఎత్తిపోతలపై మౌనమెందుకు

వృథాగా పోతున్న వరద జలాలను మిడ్ మానేరు , లోయర్ మానేరు గేట్లు ఎత్తి వేల టీఎంసీల నీటిని నదిలోకి నీరు వదులుతున్నారని ఆరోపించారు. తక్కువ ఖర్చుతో మల్లన్న సాగర్‌ను నింపుకునే అవకాశం ఉన్నా సర్కార్ ఆ ప్రయత్నం చేయడం లేదన్నారు. మిడ్ మానేరు నుంచి అనంతగిరి, రంగనాయక సాగర్ మీదుగా ఎత్తిపోతలపై మౌనముద్రలో రేవంత్‌రెడ్డి ఉన్నారని సెటైర్లు వేశారు. భారీ వర్షాల నేపథ్యంలో తక్కువ ఖర్చుతో మల్లన్న సాగర్‌కు నీటిని ఎత్తిపోసుకునే అవకాశం ఇప్పుడు తప్పితే తర్వాత రోజుల్లో ఎక్కువ ఖర్చుతో ఎల్లంపల్లి నుంచి నీటిని మిడ్ మానేరుకు, అక్కడి నుంచి మల్లన్నసాగర్‌కు ఎత్తిపోయాల్సిన పరిస్థితి ఉంటుందన్నారు. వాస్తవ పరిస్థితులకు విరుద్ధంగా నడుచుకుంటున్న రేవంత్‌రెడ్డి ప్రభుత్వం.. అసంబద్ధ నిర్ణయాలతో ప్రజలపై పెనుభారం పడుతోందని కవిత ఆక్షేపించారు. మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ రావు వయోభారంతో మంగళవారం కన్నుమూసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే పలువురు ప్రముఖులు, పార్టీల ముఖ్య నేతలు, అభిమానులు హరీశ్‌రావు ఇంటికి వెళ్లి పరామర్శిస్తున్నారు. ఆయన తండ్రి మరణం పట్ల సానుభూతి వ్యక్తం చేస్తున్నారు. తాజాగా మహబూబ్‌నగర్ పర్యటనలో జాగృతి జనం బాట కార్యక్రమంలో ఉన్న తెలంగాణ జాగృతి వ్యవస్థాపకురాలు, మాజీ ఎంపీ కల్వకుంట్ల కవిత కోకాపేట్ లోని హరీశ్‌రావు నివాసానికి భర్త అనిల్‌తో కలిసి వెళ్లారు. ముందుగా సత్యనారాయణ రావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం హరీశ్‌రావుతో మాట్లాడి, ఆయన కుటుంబ సభ్యులు, మేనత్త లక్ష్మిని ఓదార్చారు. ఇక ఆమె నేరుగా బంజారాహిల్స్‌లోని తెలంగాణ జాగృతి కార్యాలయానికి వెళ్లిపోయారు. కాగా, ఇటీవలే కల్వకుంట్ల కవిత మాజీ మంత్రి హరీశ్‌రావుపై సంచలన ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. కాళేశ్వరం అవినీతిలో తన తండ్రి కేసీఆర్ పాత్ర లేదని అంతా హరీశ్‌రావే ముందుడి నడిపించాడంటూ ఫైర్ అయ్యారు. కోవర్టుల కారణంగా బీఆర్ఎస్ పార్టీ నాశనమైందని ఆయనను ఉద్దేశించి సంచలన ఆరోపణలు చేశారు. పార్టీలో గ్రూపు రాజకీయాలకు కేరాఫ్ హరీశ్‌రావు, సంతోష్‌రావులేనని మీడియా ఎదుట స్టేట్‌మెంట్ ఇవ్వడం అప్పట్లో తెలంగాణ పాలిటిక్స్‌లో హాట్ టాపిక్‌గా మారింది. అయితే, తాజాగా హరీశ్ తండ్రి కన్నుమూసిన నేపథ్యంలో కవిత నేరుగా ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించడం ఆసక్తికరంగా మారింది. నిన్న, మొన్నటి వరకు అసలు ఇద్దరి మధ్య ఇక మాటలుండవని అనుకున్న రాజకీయ విశ్లేషకులు తాజా పరిణామంతో పాలిటిక్స్‌లో శాశ్వత మిత్రులు, శత్రువులు ఉండరనే మరోసారి రుజువైందని చెవులు కొరుక్కుంటున్నారు. ఇద్దరి మధ్య పంచాయితీ సమసినట్లేనా అని చర్చించుకుంటున్నారు.

# మొంధా తుఫాన్ పంట నష్టం రైతులకు ప్రభుత్వం ఆదుకోవాలి..

నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం తక్షణమే చెల్లించాలి..

టోకూరు సర్పంచ్ మోస్య డిమాండ్..




**అల్లూరి జిల్లా అనంతగిరి అక్టోబర్ 30 (అఖండ భూమి న్యూస్):** మండలంలో టోకూరు పంచాయతీ లో మొంధా తుపాన్ భారీ నుండి అతి భారీ వర్షం వాళ్ళ పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ప్రభుత్వంమే తక్షణమే చెల్లించాలని టోకూరు సర్పంచ్ కిల్లో మోస్య డిమాండ్ చేశారు, ఆయన గురువారం నాడు సర్పంచ్ కిల్లో మోస్య ఉప సర్పంచ్ గెమ్మెల నర్సన్న మాజీ సర్పంచ్ సారా దొన్ను మాజీ వార్డు సభ్యులు కొర్రా సోమన్న కలిసి చిట్టంపాడు, పూలుగుడ, బోడగుడ, బలియగుడ, పంచాయతీ గ్రామంలో పర్యటించారు, మొంధా తుపాన్ వలన పంట నష్టపోయిన రైతులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు, ఈ సందర్భంగా సర్పంచ్ ఉప సర్పంచ్ మాట్లాడుతూ రెవెన్యూ అధికారులు ఎగ్రికల్చర్ అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి పంట నష్టం పై అంచనా వేసి నష్ట పరిహారం చెల్లించాలని వారు కోరారు, ఈకార్యక్రమంలో విఆర్ఓ రాంబాబు, సర్వేయర్ శివకుమార్, విఆర్ఎలు రాజు అమ్మలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# తుపాన్ బాధితులకు నిత్యవసరాలు పంపిణీ



**నాతవరం అక్టోబర్ 30 (అఖండ భూమి న్యూస్):** మొంథా తుపాన్ నేపథ్యంలో నాతవరం మండలం మాధవనగరం పునరావాస కేంద్రాల్లో ఉన్న 84 మంది బాధితులకు గురువారం నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ వేణుగోపాల్ మాట్లాడుతూ తుపాన్ బాధితుల సహాయార్థం వీటిని పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాండవ ప్రాజెక్టు ఛైర్మన్ కరక సత్యనారాయణ, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నందిపల్లి వెంకటరమణ మండల ప్రత్యేకాధికారి జీ.మంగవేణి, ఎంపిపి సాగిన లక్ష్మణమూర్తి, ఎంపిడిఒ ఎంఎస్.శ్రీనివాస్, టీడీపీ నాయకులు గంటా శ్రీనివాసరావు, కూనిశెట్టి జోగి రాజు బొడ్డు ప్రవీణ్ కుమార్ మాజీ ఎంపిపిలు నేతల విజయ్ కుమార్, పారుపల్లి కొండబాబు సర్పంచ్ సోమల చిన్నతల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి కళ్యాణం వీఆర్వో తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డుపైకి ప్రమాదంగా వాలిన పెద్ద చెట్టును తొలగించిన నాతవరం ఎస్పై వై తారకేశ్వరరావు




**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం అక్టోబర్ 30 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నర్సీపట్నం మండలం నాతవరం మండలం సరిహద్దులో ములగపూడి బెన్నవరం గ్రామపంచాయతీ శివారు మార్కండేయ స్వామి వారి ఆలయం ఎదురుగా గల పెద్ద చెట్టు రోడ్డుకి ఒరిగిపోయి ప్రమాదకరంగా ఉన్నందున ఈ విషయాన్ని గ్రామస్తులు తుఫాను కారణంగా నాతవరం పోలీస్ వారికి తెలియజేయగా వెనువెంటనే ఆర్ అండ్ బి మరియు విద్యుత్ శాఖ అధికారులు సహకారంతో గురువారం ఆ చెట్టును పూర్తిగా తొలగించి ట్రాఫిక్ కి ఎటువంటి అంతరాయం లేకుండా రహదారిని పూర్తిగా నాతవరం ఎస్పై వై తారకేశ్వరరావు క్లియర్ చేయడం జరిగింది . అంతేకాకుండా గత కొన్ని నీళ్ల ఏళ్లుగా ఆ చెట్టు రోడ్డుపైకి వాలి ఉన్న పలుమార్లు అధికారులకు ప్రజలు మొరపెట్టుకున్న పట్టించుకోకపోవడం గమనార్థం మానవత్వంతో ప్రజల ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో చొరవ చూపిన ఎస్పై వై తారకేశ్వరరావు కి నాతవరం మండల ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు

# నేడు బాపట్ల ఎమ్మెల్యే ప్రజా దర్బార్

ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర రాజు




**బాపట్ల జిల్లా క్రైమ్ బ్యూరో బడుగు కృష్ణ అక్టోబర్ 30 (అఖండ భూమి న్యూస్):** బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు శుక్రవారం అనగా ఈరోజు 1.ఉదయం గం.10:00.ల నుండి - గం. 12:00ల వరకు బాపట్ల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించి ప్రజా సమస్యలపై అర్జీలు స్వీకరిస్తారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం,జనసేన,బిజెపి పార్టీ నాయకులు,కార్యకర్తలు, ప్రజలు పాల్గొనాలని ప్రత్యేక పిలుపునిచ్చారు

# ఆశ్రమ పాఠశాల విద్యార్థుల యోగక్షేమాలు తెలుసుకున్న సర్పంచ్ రమేష్ బాబు పరిశుభ్రత, భోజన నాణ్యతపై ప్రత్యేక దృష్టి



**అక్టోబర్ 30 (అఖండ భూమి న్యూస్):** రంపచోడవరం మండలం, అక్టోబర్ 30బీ(అఖండ భూమి న్యూస్) అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం మండలం ముసురుమిల్లి గ్రామంలోని ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలను సర్పంచ్ కోసు రమేష్ బాబు, ఎంపీటీసీ సభ్యుడు వంశి కుంజం సందర్శించారు. విద్యార్థుల యోగక్షేమాలు, ఆరోగ్య పరిస్థితులు, వసతి సదుపాయాలు, భోజన వసతులపై వారు సమగ్రంగా విచారించారు. పాఠశాలలో అందిస్తున్న భోజనం మెనూ ప్రకారం వండుతున్నారా, విద్యార్థులకు పోషకాహారంగా అందుతున్నదా అనే అంశాలను అడిగి తెలుసుకున్నారు. 10వ తరగతి విద్యార్థులను ఉద్దేశించి సర్పంచ్ రమేష్ బాబు మాట్లాడుతూ మీరు రాబోయే పబ్లిక్ పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించి, మీ తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలి" అని ప్రోత్సహించారు. తరువాత వారు వంటశాల, బాత్రూములు, స్టోర్ రూమ్, వసతి గదులను పరిశీలించి పరిశుభ్రత విషయంపై అధికారులకు సూచనలు ఇచ్చారు. విద్యార్థులు తమ పరిసరాలను ఎప్పుడూ శుభ్రంగా ఉంచుకోవాలని హెచ్చరించారు. ఈ సందర్భనలో హెచ్.ఎం. బాలరాజు, వార్డ్ సభ్యులు విజయ, సత్యనారాయణ, గ్రామ పెద్దలు బొబ్బా శేఖర్, వెల్ఫేర్ అసిస్టెంట్ బాపన్నమ్మ, ఎంఎల్‌హెచ్‌పీ ప్రవళిక, హెల్త్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# తుపాన్ ప్రభావిత ప్రాంతాల్లో జి. మాడుగుల సర్పంచ్ సుడిగాలి పర్యటన



**అక్టోబర్ 30 (అఖండ భూమి న్యూస్):** గత మూడు రోజులుగా ఆంధ్రా రాష్ట్రాన్ని అతలాకుతలం చేస్తున్న మోంతా తుపాన్ నేపద్యం లో జీ మాడుగుల పంచాయతీ పరిధిలో ఇల్లు కూలిపోయిన చోట్లా సర్పంచ్ గురువారం పర్యటించారు. పలు అందులో బాగంగా పంచాయతీ పరిధిలో గల రోలంగిపుట్టు గ్రామంలో సీదారి మత్యలింగం, జి ఎం కొత్తూరు గ్రామంలో సీదారి అప్పలమ్మ, కే జీ మాడుగుల లో ఏం రత్నాలమ్మ ఇల్లు కూలిపోవడం తో సర్పంచ్ కిముడు రాంబాబు, పంచాయతీ కార్యదర్శి, స్వయంగా పాల్గొని సహాయక చర్యల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఇల్లు కోల్పోయిన వారికి ప్రభుత్వం ఆదుకోవాలని, అలాగే పంట నష్టపోయిన వారి సమాచారం సేకరించి పై అధికారులకు తెలియజేసి నష్ట పరిహారం చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీఅర్వొ సింహాచలం వార్డు సభ్యులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# మొంథా విలయం రైతాంగాన్ని కోలుకోలేని విధంగా దెబ్బతీసింది : మాజీమంత్రి ప్రత్తిపాటి

నియోజకవర్గంలో వందల ఎకరాల్లో పత్తి, మిరప, ఉద్యానపంటలు దెబ్బతిన్నాయి.

కేంద్రం మానవతా ధృక్పథంతో సగమైనా పెట్టుబడిసాయం అందించి ఆదుకోవాలని విజ్ఞప్తి.

చిలకలూరిపేట, నాదెండ్ల మండలాల్లో నీటమునిగిన పొలాలు పరిశీలించి, రైతులతో మాట్లాడి నష్ట తీవ్రతను తెలుసుకున్న శాసనసభ్యులు ప్రత్తిపాటి

అమీన్ సాహెబ్ పాలెంలో తుపాను బాధితులకు ఒక్కొక్కరికి రూ.3వేల విలువైన బియ్యం, నిత్యావసరాలు అందించిన ప్రత్తిపాటి.





**చిలకలూరిపేట అక్టోబర్ 30 (అఖండ భూమి న్యూస్):** మొంథా పెను విపత్తుతో రాష్ట్ర రైతాంగం కోలుకోలేని విధంగా నష్టపోయిందని, సమస్యను గుర్తించి, మానవవతా ధృక్పథంలో కేంద్రప్రభుత్వం తక్షణం ఆదుకుంటేనే రాష్ట్రంలో సాగు బాగుపడుతుందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. గురువారం ఆయన నియోజకవర్గంలో నీటమునిగిన పంట పొలాలను పరిశీలించి, అన్నదాతలతో మాట్లాడి వారి బాధలు తెలుసుకున్నారు. చిలకలూరిపేట మండలం కోమటినేనివారిపాలెం, నాదెండ్ల మండలం ఎండుగుంపాలెం, ఇర్లపాడు గ్రామాల్లో వరదపాలైన పైర్లను పరిశీలించారు. అనంతరం అమీన్ సాహెబ్ పాలెంలో తుపాను బాధితులకు ఒక్కొక్కరికి రూ.3వేల విలువైన బియ్యం, నిత్యావసరాలు అందించి మీడియాతో మాట్లాడారు.

**పెట్టిన పెట్టుబడిలో సగం అందిస్తేనే రైతులు కోలుకుంటారు...**

రాష్ట్రవ్యాప్తంగా మొంథా తుపానుతో నష్టపోయిన రైతాంగాన్ని కేంద్రమే ఆదుకోవాలని, పెట్టిన పెట్టుబడిలో సగమైనా రైతుకు అందిస్తేనే వ్యవసాయం నిలుస్తుందని ప్రత్తిపాటి తెలిపారు. రైతులు మరలా సాగుదిశగా ఆలోచనచేసేలా ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్ లు కేంద్రాన్ని సంప్రదించి అన్నదాతలకు న్యాయం జరిగేలా చూడాలన్నారు. వందలఎకరాల్లో పంటలు నీటమునిగాయని, అవి బతుకుతాయనే నమ్మకం రైతులకు లేదన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో దెబ్బతిన్న రోడ్లు, కల్వర్టులు, డ్రైనేజ్ లు.. బ్రిడ్జిలు, ఇతర సామాజిక భవనాల నిర్మాణానికి కూడా కేంద్రం సరిపడా నిధులు అందిస్తేనే జరిగిన నష్టం నుంచి ప్రజలు త్వరగా కోలుకుంటారని ప్రత్తిపాటి తెలిపారు.

**గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే పంట పొలాల్లో వర్షపు నీరు....**

మొంథా ప్రభావం రైతులకు కన్నీళ్లు మిగిల్చిందని, ఆరుగాలం శ్రమించిన అన్నదాతను తుపాను ఈ విధంగా దెబ్బతీయడం బాధాకరమని ప్రత్తిపాటి చెప్పారు. నియోజకవర్గ వ్యాప్తంగా గతంలో ఎన్నడూ లేని విధంగా 22 సెం.మీ వర్షపాతం నమోదైందని, దాంతో వరద నీటి ప్రవాహం పొలాలు, జనావాసాల్ని ముంచేసిందన్నారు. ప్రధాన వాగులైన కుప్పగంజి, ఓగేరులో పూడిక, తూటికాడ, గుర్రపుడెక్క అడ్డుగా ఉండటంతో వరదనీటికి అడ్డంకి ఏర్పడి ప్రజలకు, పంటలకు నష్టం చేకూర్చిందన్నారు. గత ప్రభుత్వం పట్టణంలో డ్రైనేజ్ వ్యవస్థ పటిష్టతను... వాగుల్లో పూడిక తీతను పూర్తిగా విస్మరించిందని, దాని ఫలితం నేడు ప్రజలకు తీరని నష్టాన్ని కలిగించిందన్నారు. రెండు ప్రధాన వాగుల్లో ప్రవాహానికి అడ్డంకి లేకపోతే వర్షపు నీరు పట్టణంలోని నివాసాలపైకి వచ్చేది కాదని ప్రత్తిపాటి తెలిపారు. సమస్యపై తక్షణమే దృష్టి సారిస్తామని, జరిగిన నష్టాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, భవిష్యత్ లో నష్టం జరగకుండా చూస్తామని ప్రత్తిపాటి స్పష్టంచేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వాగులు, కాలువల్లో పూడిక తీత పనులపై కూడా ప్రభుత్వం దృష్టి పెడితే బాగుంటుందని ఆయన సూచించారు.పొలాల పరిశీలనకు వెళ్లిన ప్రత్తిపాటి వెంట జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, బండారుపల్లి సత్యనారాయణ, కామినేని సాయిబాబు, తేళ్ల సుబ్బారావు, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, నియోజకవర్గ రైతు అధ్యక్షులు అంబటి సోంబాబు, టీడీపీ నాయకులు గుర్రం నాగపూర్ణ చంద్రరావు, గట్టినేని రమేష్, మాలెంపాటి ఉమా, గుర్రం ఉపేంద్ర, రామాంజీ, నాగేశ్వరరావు, హనుమంతు, ఎమ్మార్వో కుటుంబరావు, అగ్రికల్చర్ అధికారులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

# నాడు బకాయిలు పెట్టి.. నేడు బుకాయింపులా? : మాజీమంత్రి ప్రత్తిపాటి



లబ్ధిదారులకు రూ.23.82 లక్షల విలువైన సీఎం.ఆర్.ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన మాజీమంత్రి ప్రత్తిపాటి.



**చిలకలూరిపేట అక్టోబర్ 30 (అఖండ భూమి న్యూస్):** ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎం.ఆర్.ఎఫ్) అందించడంలో ప్రభుత్వం ఉదారంగా వ్యవహరిస్తోందని, దేశంలో ఏ ముఖ్యమంత్రి ఇవ్వని విధంగా చంద్రబాబు ఇప్పటికే ప్రతి నియోజకవర్గానికి రూ. 10కోట్లకుపైగా సాయం అర్హులకు అందించారని ప్రత్తిపాటి చెప్పారు. నియోజకవర్గంలో ప్రతివారం 30 నుంచి 40 మందికి సీఎం.ఆర్.ఎఫ్ సాయం అందిస్తున్నట్టు ఆయన చెప్పారు. గురువారం స్థానిక క్యాంపు కార్యాలయంలో 29 మంది లబ్ధిదారులకు రూ.రూ.23.82 లక్షల విలువైన చెక్కుల్ని స్వయంగా అందించిన అనంతరం ప్రత్తిపాటి మీడియాతో మాట్లాడారు.

**గత ఆరోగ్య శాఖ మంత్రి అవినీతికి ప్రాధాన్యమిచ్చి అనారోగ్యశాఖగా మార్చారు**

గత ప్రభుత్వం ఆరోగ్యశ్రీ బకాయిలు పెట్టడంతో పాటు.. సీఎం.ఆర్.ఎఫ్ సాయాన్ని అరకొరగా, కేవలం మొక్కుబడిగానే పేదలకు అందించిందన్న ప్రత్తిపాటి.. నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహించిన ఆరోగ్య శాఖ మంత్రి అవినీతికి ప్రాధాన్యమివ్వడంతో వైద్యారోగ్యశాఖ అనారోగ్యశాఖగా మారిందని ప్రత్తిపాటి తెలిపారు. చివరకు అపాయింట్ మెంట్లకు కూడా డబ్బులు తీసుకున్న అవినీతిపరులు సిగ్గులేకుండా నేడు కూటమిప్రభుత్వంపై విమర్శలు చేస్తుంటే ప్రజలు ఛీకొడుతున్నారన్నారు. చంద్రబాబుపై, కూటమిప్రభుత్వంపై విమర్శలు చేసే నైతిక అర్హత గత పాలకులకు, అవినీతిపరులకు లేదని ప్రత్తిపాటి తేల్చిచెప్పారు. అధికారంలో ఉన్నప్పుడు బకాయిలు పెట్టి.. నేడు ఏ ముఖం పెట్టుకొని బుకాయిస్తున్నారని ప్రత్తిపాటి ప్రశ్నించారు. వైద్య సిబ్బంది.. కార్పొరేట్ ఆసుపత్రులు ధర్నాలు చేయడానికి కారణం గత పాలకుల వైఫల్యాఃలేనన్న ప్రత్తిపాటి..గత ప్రభుత్వ బకాయిల్ని చంద్రబాబు దశలవారీగా చెల్లిస్తూ ప్రజలకు ఇబ్బంది లేకుండా చూస్తున్నారన్నారు. కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, బండారుపల్లి సత్యనారాయణ, కామినేని సాయిబాబు, పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, రైతు అధ్యక్షులు అంబటి సోంబాబు, గుర్రం నాగపూర్ణ చంద్రరావు, మున్సిపల్ కౌన్సిలర్లు, టీడీపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.

# మొంథా తుఫాన్ బాధితులకు అండగా నిలిచిన జనసేన పార్టీ




గుర్రంపేటలో కూరగాయలు పంపిణీ కార్యక్రమం




**నాతవరం అక్టోబర్ 30 (అఖండ భూమి న్యూస్):** మొంథా తుఫాన్ బాధితులకు నర్సీపట్నం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్, బీసీ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ రాజాన వీరసూర్యచంద్ర ఆధ్వర్యంలో వర్షాలతో ఇబ్బందులు పడుతున్న నాతవరం మండలం ఏపీ.పురం పంచాయతీ గుర్రంపేట గ్రామంలో తుఫాన్ నేపథ్యంలో ఇంట్లో నుంచి బయటకు వెళ్లలేని పలువురు బాధితులకు గురువారం కూరగాయలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ ఉపముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తుఫాన్ నేపథ్యంలో ముందు చూపుతో పకడ్బందీ చర్యలు చేపట్టడంతో తుఫాన్ ముంపు నుండి బయటపడటం జరిగిందన్నారు. గ్రామంలో వర్షాల కారణంగా దెబ్బతిన్న ఇళ్లను పరిశీలించి ఈ విషయాన్ని ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు దృష్టికి తీసుకువెళ్లి నష్టపరిహారం అందించే ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. కష్టాల్లో, ఆపదలో ఉన్న ప్రజలకు జనసేన పార్టీ ఎప్పుడు అండగా నిలుస్తుందని చెప్పారు. అనంతరం నాతవరం జనసేన పార్టీ కార్యాలయంలో కూడా పలువురు బాధితులకు కూరగాయలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పూడి చక్రవర్తి, జిల్లా కార్యదర్శులు అల్లాడ సురేష్, పంచాడ హరినాథ్, నర్సీపట్నం వైస్ ఎంపీపీ ఇన్నం రమణ, నాతవరం మండల అధ్యక్షులు వెలగల వెంకటరమణ, సీనియర్ నాయకులు పోలుపర్తి శ్రీనివాస్, నాతవరం మండల ఉపాధ్యక్షులు గుడివాడ అసేన్ కుమార్, వత్రే నరసింహ, రెడ్డి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# త్రిపురాంతకం శాఖా గ్రంధాలయాన్ని తనిఖీ చేసిన జిల్లా గ్రంధాలయ సంస్థ కార్యదర్శి



**త్రిపురాంతకం అక్టోబర్ 30 (అఖండ భూమి న్యూస్):** త్రిపురాంతకం మండలంలో గురువారం శాఖా గ్రంధాలయాని ప్రకాశం జిల్లా గ్రంధాలయ సంస్థ కార్యదర్శి జి. వెంకట శివారెడ్డి సందర్శించి రికార్డులు తనిఖీ చేశారు, అనంతరం గ్రంథపాలకుడు జి. రామాంజి నాయక్, ప్రముఖ రచయిత, శ్రీశ్రీ కళావేదిక ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి గొట్టిముక్కుల నాసరయ్య జిల్లా గ్రంధాలయ సంస్థ కార్యదర్శిని ఘనంగా సన్మానించారు, ఈ కార్యక్రమంలో పల్లె దేవ ప్రసన్న కుమార్, మాగులూరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# మొంథా తుఫాన్ బాధితులకు జనసేపార్టీ ఆర్థికసహాయం




**శంఖవరం అక్టోబర్ 30 (అఖండ భూమి న్యూస్):** ప్రత్తిపాడు నియోజవర్గం శంఖవరం మండలం కొండ గౌరంపేట,కత్తిపూడి గ్రామాలలో మొంథా తుఫాన్ బారీ వర్షం కారణంగా నివాసగృహాలు కూలిపోయిన బాధితులకు ఈ రోజు ఉదయం కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగేళ్ల ఉదయ శ్రీనివాస్ ఆదేశానుసారం ప్రత్తిపాడు నియోజకవర్గ జనసేననాయకులు, విజయవాడ రైల్వే డివిజన్ వినియోగదారుల సలహామండల సభ్యులు గొర్లి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో మండపం పంచాయితీ కొండగౌరంపేట గ్రామ నందు ముంధా తుఫాను కారణంగా ఇల్లు కూలిపోయి ఇంట్లో అద్దెకు ఉంటున్నా చాగంటి రాజలక్ష్మిసత్యనారాయణ సర్వస్వం కోల్పోయిన చాగంటి రాజలక్ష్మిసత్యనారాయణ దంపతులను కలిసి ఆర్థికసహాయం చేస్తూ 26 %ఎస్త్ర% ల బియ్యం గ్రామ జనసేన నాయకుల సమక్షంలో పంపణీ చేశారు.మండపం గ్రామంలో సిద్దాంతపు సత్తిబాబు పూరిపాక పూర్తిగా శిధిలమైనది.సిద్దాంతపు సత్తిబాబు కలిసి ఆర్థికసహాయం చేస్తూ 26 %ఎస్త్ర% ల బియ్యం మండపం గ్రామ జనసేననాయకుల సమక్షంలో పంపణీ చేశారు.అనంతరం కత్తిపూడి గ్రామంలో కొజ్జరపు చందయ్య,వాడపర్తి అప్పారావుల పెంకుట్లి కూలిపోయి నిరాశ్రయులైన వారిని కలిసి ఆర్థికసహాయం చేస్తూ 26 %ఎస్త్ర% ల బియ్యం పంపణీ చేశారు.ఈ కార్యక్రమాలలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కార్యదర్శి నల్లల రామకృష్ణ, జిల్లా టెలికమ్యూనికేషన్ సలహమండలి సభ్యులు మేకల కృష్ణ,పార్లమెంటరీ కమిటి సభ్యులు రావూరి వెంకటేశ్వరరావు,మండపం జనసేన నాయకులు పొలం వెంకటరత్నం,వేల్పుల నరసింహమూర్తి,చాగంటి అప్పారావు,నక్కా నాగేశ్వరావు,వేల్పుల నాగబాబు,ఉటుకూరి రంగా దాసరి శ్రీను,గుండిబిల్లి నూకరాజు,కత్తిపూడి జనసేన నాయకులు బొజ్జ చిన్నా, జీలకర్ర సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ అమరవీరుల ఓపెన్ హౌస్





**పిట్టలవాని పాలెం అక్టోబర్ 30 (అఖండ భూమి న్యూస్):** పిట్టల వాని పాలెం మండలం లోని చందోలు పోలీస్ స్టేషన్లో అమరవీరుల వారోత్సవాలు పురస్కరించుకొని స్కూల్ పిల్లలతో ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని చందోలు ఎస్ ఐ మర్రి వెంకట శివకుమార్ గురువారం నిర్వహించారు కార్యక్రమం లో భాగంగా చందోలు పోలీస్ స్టేషన్ లో ఉన్న రికార్డులు స్టేషన్ సిబ్బంది పనితీరు పై విద్యార్థులను కమ్యూనికేషన్ సెట్ లో మాట్లాడించారు.విద్యార్థులు భవిష్యత్తులో సమాజానికి ఏ విధంగా ఉపయోగపడాలో వారికి అవగాహన కల్పించారు. ఈకార్యక్రమం లో ట్రైనీ ఎస్ ఐ రాజ్యలక్ష్మి స్టేషన్ సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు

## మొంథా తుఫాన్ వర్షానికి ఇల్లు కోల్పోయిన బిసోయి. కృష్ణ ప్రభుత్వం ఆదుకోవాలి



**అల్లూరి జిల్లా అనంతగిరి అక్టోబర్ 30 (అఖండ భూమి న్యూస్):** మండలంలో కోనాపురం పంచాయతీకి చెందిన లిడ్డంగి గ్రామానికి చెందిన బిసోయి కృష్ణ ఇల్లు మొంథా తుఫాన్ తీవ్ర ప్రభావము వలన కురిసిన భారీ వర్షాల కారణంగా లిడ్డంగి గ్రామంలో బుధవారం నాడు అతి భారీ వర్షానికి సాయం కాలం పెంకిళ్లు మాటి గోడలు కూలి సగభాగం ధ్వంసం అయింది.అయితే ఈ ఘటనలో ఎటువంటి ప్రాణనాష్టంగానే ఆస్తి నష్టం కానీ జరగలేదని బాధితుడు బిసోయి కృష్ణ తెలిపారు.ఇల్లు కోల్పోయిన మాకు కూటమి ప్రభుత్వం ఉన్నత అధికారులు స్పందించి వారి కుటుంబాన్ని ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## ట్రాఫిక్ కు అంతరాయం కలిగిస్తే చర్యలు తప్పవు

యర్రగొండపాలెం సీఐ కే అజయ్ కుమార్



**యర్రగొండపాలెం అక్టోబర్ 30 (అఖండ భూమి న్యూస్):** ఫుట్ పాత్ లను ఆక్రమించి వ్యాపారాలు చేస్తూ ట్రాఫిక్ కు అంతరాయం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని యర్రగొండపాలెం సీఐ కే అజయ్ కుమార్ హెచ్చరించారు. గురువారం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు యర్రగొండపాలెంలోని మార్కాపురం, యర్రగొండపాలెం రహదారుల్లో ఫుట్ పాత్ లను ఆక్రమించి. చిరు వ్యాపారాలు చేసుకుంటున్న వారితో ఆయన మాట్లాడారు. ఫుట్ పాత్ ల అవతల తోపుడు బండ్లను పెట్టుకొని వ్యాపారాలు చేసుకోవాలని, ట్రాఫిక్ కు అంతరాయం కలిగించవద్దని సూచించారు. రోడ్డుకు ఇరువైపులా ఉన్న వ్యాపార సముదాయాలకు సంబంధించిన మెట్లు,షెడ్లపై దుకాణాలు పెడితే ఉపేక్షించేది లేదన్నారు. ఫుట్ పాత్ లపై వ్యాపారాలు చేసుకునే వారు స్వచ్ఛందంగా తొలగించుకోవాలన్నారు. లేకపోతే పంచాయితీ సిబ్బంది చేత వాటిని తొలగిస్తామని తెలిపారు.

## శ్రీశైలం దేవస్థానంలోసాంస్కృతిక కార్యక్రమాలు







**శ్రీశైలం అక్టోబర్ 30 (అఖండ భూమి న్యూస్):** దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా (నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా) శ్రీ దుర్గాదేవి కూచిపూడి అండ్ భరతనాట్యం ఆర్ట్ అకాడమీ, యాదాద్రి, భువనగిరి జిలా వారిచే సంప్రదాయ నృత్యప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ సంప్రదాయ నృత్యకార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమములో వినాయకప్రార్థన, మూషికవాహన, తాండవ నృత్యం, అఖిలాండేశ్వరి, శంభో శివశంభో ఓం నమశ్శివాయా, ప్రణవాలయ, అఖిలాండేశ్వరి, ఓంకారరూపిణి, శంభో శివశంభో తదితర గీతాలకు రామదుర్గ, శశాంక్, అమూల్య, హరిప్రియ శుశ్రుత, సూర్య తదితరులు నృత్యప్రదర్శన చేయనున్నారు. కాగా ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజూ హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాధన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.

## మొంథా తుఫాన్ ప్రభావంతో నష్టపోయిన పంటలని అధికారాలుతో కలిసి ప్రత్యక్షంగా పరిశీలించిన ఎమ్మెల్యే సత్యప్రభ రాజా





**ప్రత్తిపాడు అక్టోబర్ 30 (అఖండ భూమి న్యూస్):** మొంథా తుఫాన్ ప్రభావంతో ప్రత్తిపాడు మండలంలోని ధర్మవరం, పెద్దిపాలెం గ్రామాల్లో భారీ ఈదురుగాలులు, వర్షాల కారణంగా పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. రైతుల పంటనష్టాలను ప్రత్యక్షంగా పరిశీలించేందుకు ఎమ్మెల్యే సత్యప్రభ స్వయంగా గ్రామాలను సందర్శించారు. పత్తి, వరి పంటలతో పాటు అరటి, బొప్పాయి, ఆకుకూరలు, కూరగాయల పంటలు కూడా నష్టపోయిన పరిస్థితిని ఎమ్మెల్యే పరిశీలించి, స్థానిక రైతులు, వ్యవసాయ అధికారులు నుంచి వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ, నియోజకవర్గ వ్యాప్తంగా తుఫాన్ తాకిడికి గురైన ప్రాంతాల్లో పంట నష్టాన్ని పూర్తి స్థాయిలో అంచనా వేయాలని, అధికారులకు సూచించామని తెలిపారు. ప్రాథమికంగా చాలా రకాల పంటలు నష్టపోయిన విషయం గమనించామని, పూర్తి నివేదిక అందిన వెంటనే రైతుల నష్టాలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. ప్రభుత్వం అండగా ఉంటుందని, ఏ ఒక్క రైతు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఎమ్మెల్యే సత్యప్రభ హామీ ఇచ్చారు. తుఫాన్ ప్రభావంతో నష్టపోయిన రైతుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.

## నూతన సీఐకు టీడీపీ నాయకులు సన్మానం

సీఐ అజయ్ కుమార్ న్ను సన్మానిస్తున్న పుల్లల చెరువు టీడీపీ నాయకులు






**పుల్లల చెరువు అక్టోబర్ 30 (అఖండ భూమి న్యూస్):** పుల్లలచెరువు మండల టిడిపి నాయకులు యర్రగొండపాలెం నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన కె అజయ్ కుమార్ ను పట్టణంలోని స్థానిక పోలీస్ స్టేషన్ లో గురువారం పుల్లల చెరువు మండల టిడిపి నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి చాలువలు,పూలమాలలు, స్వీట్లు తినిపించి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని ట్రాఫిక్,శాంతిభద్రతల సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో పుల్లలచెరువు మండల టిడిపి మాజీ అధ్యక్షులు పయ్యావుల ప్రసాద్ రావు, ఏఎంసి మాజీ డైరెక్టర్ ఉప్పల హనుమంతరావు , పుల్లలచెరువు టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్ర శబరిమలై లో అంగరంగ వైభవంగా ప్రారంభమైన కోటి బిల్వార్చన..



18 రోజులు పాటు నిరంతరంగా పూజా కార్యక్రమాలు.



ధర్మకర్త : కుసుమంచి శ్రీనివాసరావు.

**శంఖవరం, అక్టోబర్ 30 (అఖండ భూమి న్యూస్):** మండలంలోని సిద్ధివారిపాలెం గ్రామంలో వెలసిన ఆంధ్ర శబరిమలై శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో కోటి బిల్వార్చన మహోత్సవం ఘనంగా ప్రారంభమైందని ఆలయ ధర్మకర్త చైర్మన్ కుసుమంచి శ్రీనివాసరావు గురుస్వామి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోటి బిల్వార్చన మహోత్సవ కార్యక్రమం పురస్కరించుకుని గురువారం తెల్లవారుజామునే వేదపండితుల మంత్రోచ్ఛారణల మధ్య స్వామివారికి గణపతి పూజ, ఏక వార అభిషేకం, హోమాలు, 18 మెట్లు పూజ, మహాభిషేకాలు, పుష్పార్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగాయని . ఉదయం 8 గంటలకు శంఖవరం గ్రామానికి చెందిన గురుస్వాములు పర్వత సుభాష్, పర్వత చంటిబాబు చేతుల మీదుగా కోటి బిల్వార్చన కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని.



మధ్యాహ్నం 12 గంటలకు జి కొత్తపల్లి గ్రామానికి చెందిన కోన బాబ్జి, శ్రీను, స్వాములు ఆధ్వర్యంలో వ్యవస్థాపక ధర్మకర్త శ్రీనివాసరావు చేతుల మీదుగా వేద పండితుల మంత్రోచారణ ల మధ్య 18 మెట్ల పూజలు ఘనంగా నిర్వహించారు. తొలి హారతి సమర్పించిన అనంతరం ఆలయ ప్రాంగణం "స్వామియే శరణం అయ్యప్ప" నినాదాలతో మార్మోగనుంది. సాయంత్రం నాలుగు గంటలకు ఆలయ ప్రాంగణంలోని కుసుమంచి సత్య శ్రీనివాసరావు కొండపై శంఖవరం గ్రామానికి చెందిన బోండా నాగేశ్వరావు కుటుంబ సభ్యులు సహకారంతో 7 అడుగుల ఎత్తు గల తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామివారి విగ్రహంను ఇదే వేదికపై హనుమంతుడు విగ్రహాల ప్రతిష్ఠాపనలు ఎంతో వైభవంగా నిర్వహించబడ్డాయి.. ఈ కార్యక్రమాల సందర్భంగా ఆలయ పరిసరాల్లో దీపాలంకరణలు, పుష్పాలతో ముస్తాబు, సంగీత భజన కార్యక్రమాలు, అన్నదాన ఏర్పాట్లు భక్తులను ఆహ్లాదపరచనున్నాయి. అనంతరం ఆలయ ఆవరణలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

## బొర్రా పునరావాస కేంద్రంలో సందర్శించి బాధిత కుటుంబాలకు భరోసా కల్పించిన అనంతగిరి జడ్పిటిసి దీసరి గంగరాజు







**అల్లూరి జిల్లా అనంతగిరి అక్టోబర్ 30 (అఖండ భూమి న్యూస్):** మొంథా తుపాన్ బాధిత కుటుంబాలతో మాట్లాడుతూ ఆ గ్రామాలకు మోడల్ కాలనీలు నిర్మించాలి, బాధితులను ఆదుకోవాలి, అనంతగిరి మండలంలోని కోనాపురం పంచాయతీ కి చెందిన వంటల మామిడి. చప్పాడి, గ్రామాలను సురక్షిత ప్రాంతాలకు తరలించి, వారికి మోడల్ కాలనీ నిర్మించి, ఆ గిరిజన ఆదివాసీ కుటుంబాలను సంరక్షించాలని అనంతగిరి జెడ్పిటిసి దీసరి గంగరాజు, రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.మోడల్ కోలనీ ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపించాలని జిల్లా కలెక్టర్ ని కోరారు. ఆయన గురువారం నాడు పర్యటించి చప్పాడి పునరావాస కేంద్రాన్ని సందర్శించి, తుఫాన్ బాధితులకు భరోసా ఇచ్చారు. అనంతగిరి మండలంలో మొంథా తుఫాన్ ప్రభావం తీవ్రంగా ఉన్న సంగతి తెలిసిందే. భారీ వర్షాలకు కొండవాలు గ్రామమైన వంట్లమామిడి ప్రమాదానికి గురైంది. గ్రామానికి అతి సమీపంలో ఉన్న కొండచరియలు విరిగిపడడంతో వంట్ల మామిడిలో జీవిస్తున్న గిరిజన కుటుంబాలకు చప్పడిలో జీవిస్తున్న గిరిజనులు బొర్రా ఆశ్రమ పాఠశాల వద్ద తలదాచుకుంటున్నారు. వారికోసం జిల్లా యంత్రాంగం పునరవాస కేంద్రం ఏర్పాటు చేసి, సహాయక చర్యలు అందిస్తు, ఆహార పదార్థాలు అందిస్తున్నారు. చప్పాడిలో పునరావాసం పొందుతున్న వంటల మామిడి, గిరిజనులను స్థానిక జడ్పిటిసి గంగరాజు పర్యటన చేసి వారికీ పరామర్శించి, ధైర్యం చెప్పారు. వారు ఎదుర్కొంటున్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బొర్రా సర్పంచ్ జన్ని.అప్పారావు, పంచాయితీ సెక్రటరీ వంతల.మోజేస్ వి.ఆర్.ఒ, విజయమణి బొర్రా పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు దూరు. ప్రసాద్, సిపిఎం పార్టీ మండల నాయకుడు గెమ్మెల.దేవన్న,పాంగి.మద్దు, అనంతగిరి వైస్ సర్పంచ్ జన్ని.గుండు,బొర్రా వార్డ్ నంబర్ లు సింహాద్రి, ద్వారుస్వామి, వి ఆర్ ఏ లు కిల్లో దామోదర్, సంజీవురావు సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పనిచేసే ప్రభుత్వం.. అనుభవజ్ఞుడైన నాయకుడు ఉండబట్టే ప్రాణ, ఆస్తినష్టం తగ్గింది : మాజీమంత్రి ప్రత్తిపాటి.

మొంథా తుపానుతో నిరాశ్రయులైన పసుమర్రు ఎస్టీ కాలనీ నిర్వాసితులకు రూ.3వేల నగదు, 25 కిలోల బియ్యం, 6 రకాల నిత్యావసరాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి.

గత పాలకులు ప్రజల్ని గాలికి వదిలేసి.. రోడ్లు, డ్రైనేజ్ ల నిర్వహణను పట్టించుకోనందునే నేడు ప్రజలకు కష్టాలు





**చిలకలూరిపేట అక్టోబర్ 30 ( అఖండ భూమి న్యూస్):** తుపాను విలయంతో ఇళ్లు కోల్పోయిన వారు ఇంటి నిర్మించుకుంటే ప్రభుత్వ సాయం అందేలా చూస్తామని, ఇంటి స్థలాలు కూడా త్వరలోనే ప్రభుత్వం మంజూరు చేస్తుందని, పంట నష్టపోయిన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పరిహారం అందేలా అధికారులు చొరవచూపాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. గురువారం రాత్రి ఆయన తుపాను వరదతో నీటమునిగి నిరాశ్రయులైన పసుమర్రు ఎస్టీ కాలనీ నిర్వాసితులకు ప్రభుత్వం పంపిణీ చేసిన ఆర్థిక సాయం, బియ్యం, 6 రకాల నిత్యావసరాలు అందించారు. ఇంటిలో ఒక్కరుంటే రూ.1000లు 25 కేజీల బియ్యం... నిత్యావసరాలు.. ఇద్దరుంటే రూ.2,000, బియ్యం, నిత్యావసరాలు.. ముగ్గురు అంతకంటే ఎక్కువ ఉన్నవారికి రూ.4,000 బియ్యం నిత్యావస రాలను 205 మందికి ప్రత్తిపాటి స్వయంగా అందించారు. ఈ సందర్భంగా ఆయన నిర్వాసితుల్ని ఉద్దేశించి మాట్లాడారు. పసుమర్రు గ్రామస్తులు, అధికారులు సకాలంలో స్పందించి ఎస్టీ కాలనీలో ప్రాణనష్టం జరక్కుండా ప్రజల్ని కాపాడారని ప్రత్తిపాటి చెప్పారు. పనిచేసే ప్రభుత్వం ఉంటే ప్రజలకు, రాష్ట్రానికి ఎలాంటి నష్టం జరగదని మరోసారి కూటమిప్రభుత్వ పనితీరు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వం నిరూపించిందన్నారు. గత ఐదేళ్లు రాష్ట్రాన్ని గాలికి వదిలేసి, పల్లెలు.. పట్టణాల్లో రోడ్లు, డ్రైనేజ్ ల వ్యవస్థను పట్టించుకోనందునే, మొంథా తుపాను తీవ్రత వల్ల వరదనీరు పొలాల్ని, ఇళ్లను ముంచేసిందన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో గతపాలకులు ఉంటే ప్రజల బతుకులు నీళ్లలోనే తెల్లారిపోయేవని ప్రత్తిపాటి చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్ మొంథా తుపాను ఏర్పడింది మొదలు ఈ రోజువరకు కూడా నిత్యం రాత్రింబవళ్లు పర్యవేక్షించి, సమర్థతతో రాష్ట్రంలో ఆస్తి.ప్రాణనష్టం లేకుండా చూశారన్నారు. చంద్రబాబు వంటి అనుభవజ్ఞుడు ఉండబట్టే.. మొంథా ప్రభావం రాష్ట్రంపై అధికంగా ఉన్నా.. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని జాగ్రత్తలు చేపట్టారన్నారు. ప్రభుత్వ యంత్రాంగం కూడా వేగంగా స్పందించి ప్రజలకు అండగా నిలిచిందన్నారు భవిష్యత్ లో పసుమర్రు గ్రామానికి ఎలాంటి వరద లేకుండా చూస్తామని ఈ సందర్భంగా ప్రత్తిపాటి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, తేళ్ల సుబ్బారావు, ఎమ్మార్వో షేక్ మహమ్మద్ హుస్సేన్, గ్రామ నాయకులు జాలాది సుబ్బారావు, కొడాలి శ్రీనివాసరావు, చైతన్య, గద్దె చౌదరి, కిషోర్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, ఎంపీడీవో, అధికారులు , టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పంట నష్టానికి తక్షణమే పరిహారం ఇవ్వాలి:మాజీ మంత్రి విడదల రజిని డిమాండ్





**చిలకలూరిపేట అక్టోబర్ 30 (అఖండ భూమి న్యూస్):** నియోజకవర్గ పరిధిలో అకాల వర్షాలు, తుఫానుల కారణంగా నష్టపోయిన రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని, వారికి న్యాయమైన నష్టపరిహారం అందించాలని మాజీ మంత్రి, చిలకలూరిపేట నియోజకవర్గ వైసీపీ ఇన్చార్జి విడదల రజిని డిమాండ్ చేశారు.రైతులను ఆమె గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా రైతులు పండించిన మొక్కజొన్న పంట పూర్తిగా దెబ్బతిని, మొలకెత్తిన కంకులను మాజీ మంత్రి రజినికి చూపించారు. రైతుల వేదనను విన్న ఆమె మాట్లాడుతూ పంట నష్టపోయి ఆర్థికంగా చితికిపోయిన రైతన్నలను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి. వారికి కౌలు రైతులందరికీ కలిపి రూ. 25,000/- (ఇరవై ఐదు వేల రూపాయలు) చొప్పున ఎకరానికి నష్టపరిహారం ఇవ్వాలని ,రైతులు తీవ్రంగా నష్టపోయినా, అధికార పార్టీ నేతలు గానీ, ప్రభుత్వ అధికారులు గానీ వారిని పరామర్శించడానికి కూడా రాలేదని ఆమె విమర్శించారు. రైతుల కష్టాలు ప్రభుత్వానికి పట్టవా అని ప్రశ్నించారు. ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన హామీలను, ముఖ్యంగా పంటల బీమా, నష్టపరిహారం విషయంలో ప్రభుత్వమే బాధ్యత వహించాలని రజిని గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక వైసీపీ నాయకులు, కార్యకర్తలు మరియు రైతులు పాల్గొన్నారు.

## అప్రమత్తత: మన భాగస్వామ్య బాధ్యత ప్రజవగాహన సదస్సు







**శ్రీశైలం అక్టోబర్ 30 (అఖండ భూమి న్యూస్):** సున్నిపెంటస్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ పీ. హుస్సేన్ భాషా అధ్యక్షతన కళాశాల డైరక్టర్ ఆదేశాల మేరకు అప్రమత్తత: మన భాగస్వామ్య బాధ్యత" అనే అంశంపై అవగాహన సదస్సును నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ జి. చంద్రబాబు మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు నిజజీవితంలో అప్రమత్తంగా మెలిగి ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకోవాలని పేర్కొన్నారు. కళాశాలలో క్రమశిక్షణతో మెరిగి నేరాలకు సంఘ వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొనకూడదని సూచించారు. అదేవిధంగా వివిధ సెక్షన్లకు సంబంధించి పరారూపణ ప్రక్రియల గురించి జరిమానాల గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎ. బుద్ధయ్య అధ్యాపకులు డాక్టర్ కి రాజన్న, ఎస్. మహేశ్వర్ రెడ్డి, డాక్టర్ ఎస్. శివ నాగిరెడ్డి ఎస్. పూర్ణిశ్వర్ రెడ్డి,టీ ఇందిరా ప్రియదర్శిని,డాక్టర్ వై. కిరణ్ కుమార్ కుమార్ షాహిదా, మీనాక్షి మరియు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నరు

## బాపట్ల తుఫాను ప్రభావం పంటలకు నష్టాం సిద్ధం చేయాలి

జిల్లా కలెక్టర్ డా. వి. వినోద్ కుమార్



**బాపట్ల జిల్లా క్రైమ్ బ్యూరో ఐదుగు కృష్ణ అక్టోబర్ 30 (అఖండ భూమి న్యూస్):** బాపట్ల జిల్లాలో తుఫాను ప్రభావంతో పంటలకు జరిగిన నష్టాల అంచనాలను తక్షణమే సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ డా. వి. వినోద్ కుమార్ అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్‌లోని న్యూ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో తుఫాను పరిస్థితులపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రైతులకు న్యాయం జరిగేలా వ్యవసాయ, ఉద్యాన పంటల నష్ట వివరాలను పారదర్శకంగా సేకరించాలని సూచించారు.

# తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి....

సిపిఎం డిమాండ్....

**ఆలేరు అక్టోబర్ 30. (అఖండభూమి న్యూస్):** అకాల వర్షంతో తడిసి ముద్దైన ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం నాడు ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షానికి యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు వ్యవసాయ మార్కెట్ యార్డులో తడిసిన ధాన్యాన్ని సిపిఎం జిల్లా నాయకులు ఎంఏ ఇక్బాల్ సిపిఎం నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడిన అనంతరం మార్కెట్ కార్యదర్శి పద్మజతో మాట్లాడి తడిసిన ధాన్యాన్ని నేచర్తో సంబంధం లేకుండా, ఇలాంటి షరతులు లేకుండా వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. తుఫాన్ ప్రభావంతో కురిసిన వర్షాలకు రైతులు తమ రెక్కలు ముక్కలు చేసుకుని, ఆరుకాలం కష్టపడి పండించిన పంట వర్షంతో తడిచి నేచర్ రాకపోవడం వల్ల తిరిగి ఆరబోయడం, మళ్లీ వర్షంలో తడవడం వల్ల రైతులు మానసిక శోభకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు, జిల్లా కలెక్టర్ స్పందించి



మిల్లర్లతో మాట్లాడి రైతుల ధాన్యాన్ని మ్యాటర్తో సంబంధం లేకుండా వెంటనే కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రైతులు పోసిన వరకుప్పలను వర్షం నుంచి కాపాడడంలో తల మునకలై కష్టపడ్డప్పటికీ ప్రయోజనం లేకపోయిందని వాపోయారు. కొంతమంది రైతులకు సంబంధించిన వరి పంట పొలంలోనే తడిసి నీట మునిగిందని చెప్పారు. మెంద తుఫాన్ రైతుల పాలిట తీరని శోకం మిగిల్చిందని అన్నారు. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి, రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన



పంటను కొనుగోలు చేసేందుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకుంటే సిపిఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు మోరిగాడి రమేష్, వడ్డెమాను బాలరాజు, ఘనగాని మల్లేశం, మోరిగాడి అశోక్, పాపిరెడ్డి, అంగిరేకుల శ్రీను, లక్కాకుల శ్రీను, లక్ష్మి, మొరిగాడి మహాలక్ష్మి, మన్నె ఆంజనేయులు, స్వరూప, గుండె అండాలు, తదితరులు పాల్గొన్నారు....

# జలదిగ్బంధంలో జనగామ జిల్లా కేంద్రం

లక్ష్మీబాయి కుంట, బాలాజీ నగర్, జ్యోతి నగర్ కాలనీలలో తక్షణమే సహాయక చర్యలు చేపట్టి, ప్రజలను ఆదుకోవాలి....

సిపిఎం డిమాండ్....





**జనగామ అక్టోబర్ 30. (అఖండభూమి న్యూస్):** జనగామ జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ బుధవారం నాడు కురిసిన భారీ వర్షానికి జలదిగ్బంధంలో చిక్కుకుందని సిపిఎం జిల్లా నాయకులు బూడిద గోపి, పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ లు చెప్పారు. గురువారం నాడు సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో జలదిగ్బంధంలో చిక్కుకున్న కాలనీలలో వారు పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలోని గిర్నిగడ్డ, లక్ష్మీబాయి కుంట పేదల నివసించే ప్రాంతం పూర్తిగా జలదిగ్బంధంలో చిక్కుకుపోయి, నివాసాలలోకి భారీగా వరద నీరు చేరి, నిత్యవసర వస్తువులు, వంట గిన్నెలు కొట్టుకుపోయి, దుస్తులు కలిసి ముద్దయిందని అన్నారు. నివాసాలలోని బీరువాలు, ఫ్రిడ్జిలు, ఇతర వస్తువులు చెడిపోయి తీరని నష్టం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే వరదలలో చిక్కుకున్న ప్రజలకు మున్సిపల్ అధికారులు, ప్రజా ప్రతినిధులు తక్షణ సహాయక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కాలనీలోని ప్రతినివాసానికి 25 వేల రూపాయల ఆర్థిక తక్షణ సహాయం అందించి, నిర్వాహస్తులను ఆదుకోవాలని సూచించారు. హైదరాబాదు రోడ్డులో గల మూడో వార్డులోని బాలాజీ నగర్, జ్యోతి నగర్ లలో వరద ముంపుకు గురైన వాడలలో లోతట్టు ప్రాంతాలన్నీ ముంపుకు గురయ్యాయని తెలిపారు. వర్షపు నీరు, మురుగు కాలువల నీరు సరైన ప్రణాళిక, క్రమ పద్ధతిలో పంపడానికి మున్సిపల్ అధికారులు పనిచేయకపోవడం అత్యంత హేయనీయమని అన్నారు. మూడో వార్డులో 9 కోట్ల రూపాయలతో నిర్మాణం చేపడుతున్న పెద్ద మురుగు కాలువల పనులు నత్త నడకన సాగడం వలన వరద నీటికి ఆటంకంగా ఏర్పడిందని ఆరోపించారు. సకాలంలో మురుగు కాలువల పనులను పూర్తి చేసి వరద నీరంతా పెద్ద మురుగు కాలువలోకి పోయే విధంగా చేసి ఉంటే జ్యోతి నగర్, బాలాజీ నగర్ లలో వరద సంభవించేది కాదని అన్నారు. పట్టణంలో శాశ్వత ప్రాదిపాదికన వరద నివారణ పనులు చేపట్టేందుకు ప్రత్యేక పరిశీలన చేపట్టాలని ఈ సందర్భంగా జిల్లా స్థానిక సంస్థల అదన కలెక్టర్, మున్సిపల్ ప్రత్యేక అధికారి పింకేజ్ కుమార్ ను కోరారు. తరచూ వరదలు రావడం వల్ల నివాసాలలోకి బురద నీటితో పాటు క్రిమి కీటకాలు, విష సర్పాలు వరదతో పాటే వస్తున్నాయని తెలిపారు. వర్షాలు తగ్గిన అనంతరం దోమల తీవ్రత అధికంగా ఉంటుందని ఆందోళన వ్యక్తం చేశారు. దోమల వలన ప్రజలు



అనారోగ్యాల బారిన పడుతూ, లక్షలాది రూపాయలు వైద్యం కోసం వెచ్చించాల్సిన పరిస్థితి నెలకొన్నదని చెప్పారు. వెంటనే శాశ్వత పనులను చేపట్టకుంటే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రజలను సమీకరించి, పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బాల్నె వెంకట మల్లయ్య, బోట్ల శ్రావణ్ కుమార్, పాము శ్రీకాంత్, చిదురాల ఉపేందర్, పంతం సాయి ప్రసాద్, భునాద్రి వెంకటేష్, మాదాసు సుధాకర్, ఎండి నాజియా, విశ్రాంత ఉద్యోగులు భత్తిని చుక్కయ్య, యాకూబ్, గడ్డం అనిల్, జులేఖ బేగం, గణిపాక బిక్షపతి, ఎల్లమ్మ, మల్లమ్మ, స్వప్న, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు....

## వర్షానికి కూలిన ఇంటిని పరిశీలిస్తున్న వార్డ్ కాంగ్రెస్ నాయకులు



**బెల్లంపల్లి అక్టోబర్ 30(అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు బుధవారం హనుమాన్ బస్తీ లోని హనుమాన్ గుడి దగ్గర గల నాగమల్ల సోమయ్య ఇల్లు కురిసిన భారీ వర్షాల కారణంగా కూలిపోయింది.ఈ విషయాన్ని వార్డ్ కాంగ్రెస్ నాయకులు గెల్లి రాజలింగు సందర్శించి ఇట్టి విషయాన్నీ ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి తెలియజేయగా,ఎమ్మెల్యే వెంటనే స్పందించి,ఇందిరమ్మ ఇల్లు తప్పకుండా మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఇట్టి విషయమై గెల్లి రాయలింగు (తాజా మాజీ కౌన్సిలర్),లెంకల శ్రీనివాస్ (పట్టణ ఉపాధ్యక్షులు లెంకల సన్ని అలాగే రంజిత్ ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ఎమ్మెల్యే బాధిత కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.జరిగిన బాధాకర సంఘటను తెలిపిన వెంటనే స్పందించిన ఎమ్మెల్యే వినోద్ గారికి బస్తీ వాసులు ధన్యవాదాలు తెలియజేశారు...

## జూబ్లీహిల్స్ బై ఎలక్షన్ ఎన్నికల ప్రచారం. చేసిన షబ్బీర్ ఆలీ...

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 30 (అఖండ భూమి న్యూస్):** ఎర్రగడ్డలోని పలు డివిజన్ లలో

ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ , మంత్రి జూపల్లి కృష్ణారావు గారు పలువురు నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. ప్రచారానికి అనూహ్య స్పందన గురువారం లభించింది. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గుర్తు చేతి గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి నవీన్ యాదవ్ మ అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ ప్రచారం చేయడం జరిగింది. ప్రచారానికి వెళ్లి తమ ఓటు తప్పకుండా నవీన్ యాదవ్ చేతి గుర్తుకు ఓటు వేసి తమ నియోజకవర్గం అభివృద్ధి చేసుకోవాలని కోరారు.



## షబ్బీర్ అలీ గారికి మంత్రి పదవి ఇవ్వాలి...

కామారెడ్డి జిల్లా అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకరించాలి..

టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బాలు..



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 30 (అఖండ భూమి న్యూస్):** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్కి మంత్రి పదవిని ఇచ్చి కామారెడ్డి జిల్లా అభివృద్ధికి సహకరించాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బాలు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని కామారెడ్డి అభివృద్ధి కోసం పాటుపడ్డ వ్యక్తి షబ్బీర్ అలీ గారు అని 15 సంవత్సరాల నుండి కామారెడ్డి అభివృద్ధికి లేక ప్రజలు ఎంతో ఇబ్బందులకు గురవుతున్నారని కనీసం విద్యార్థుల కోసం ఉన్నత విద్యాసంస్థలు లేనటువంటి జిల్లాగా కామారెడ్డి నిలిచిపోయిందని,అభివృద్ధి పనులకు నిధులు లేక ప్రజలు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారని ఈ సమస్యలకు పరిష్కారం జరగాలంటే షబ్బీర్ అలీ గారికి మంత్రి పదవి ఇవ్వడం ద్వారానే కామారెడ్డి అభివృద్ధి సాధ్యమవుతుందని ఈ విషయాన్ని కాంగ్రెస్ పార్టీ కేంద్ర అధిష్టానం గుర్తించాలని,మంత్రి పదవి వచ్చే విధంగా ముఖ్యమంత్రి కృషి చేయాలని అన్నారు.

## పశువుల అక్రమ రవాణాకు సిద్ధమైన భారీ కంటైనర్లు

- జింకలగూడెం టూ హైదరాబాద్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 30 (అఖండ భూమి న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం మోరంపల్లి బంజర సమీపంలోని జింకలగూడెం సీతారామ కాలువ కేంద్రంగా పశువుల అక్రమ రవాణా...జింకలగూడెం నుండి హైదరాబాద్ కు ప్రతీరోజు పశువుల అక్రమ రవాణాకు భారీ కంటైనర్లను ఏర్పాటు చేసిన వైనం ఈ అక్రమ రవాణాన్ని కట్టడచేసే అధికారులు లేరా అని స్థానిక ప్రజలు ప్రశ్నిస్తున్నారు అక్రమ రమణాను నిలుపుదల చేయకపోతే గ్రామస్తులమైన మేము ఎవరైతే ఈ అక్రమ రమణా వ్యాపారం చేస్తున్నరో వారి పైన జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేసి కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు

## విజయవంతమైన ఉచిత క్యాన్సర్ పరీక్ష శిబిరం





**అశ్వరావుపేట, అక్టోబర్ 30 (అఖండ భూమి న్యూస్):** అశ్వారావుపేట నియోజకవర్గం దమ్మపేట మండలం గండుగులపల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత క్యాన్సర్ పరీక్షా శిబిరం విజయవంతంగా కొనసాగింది. ఈ కార్యక్రమాన్ని హైదరాబాద్ బసవతారకం ఇండో-అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ మరియు రీసెర్చ్ సెంటర్ వారు ఏర్పాటు చేయగా ఉదయం 9 గంటల నుండి పరీక్షలు నిర్వహించారు. నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుంచి పురుషులు మహిళలు వృద్ధులు పొగాకు మరియు మద్యం సేవించే వారు ఉచిత పరీక్షలు చేయించుకున్నారు వైద్యులు ప్రజలకు క్యాన్సర్ ఎలా వస్తుంది దాని మొదటి లక్షణాలు ఏమిటి తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు.ఈ ఉచిత శిభిరాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ అశ్వారావుపేట నియోజకవర్గ ప్రజలు ఆరోగ్యంగా ఉండాలనే ఆలోచనతో ప్రజల ఆరోగ్యాలను కాపాడటమే లక్ష్యంగా పెట్టుకున్నట్టు తెలిపారు.ఆర్థిక సమస్యలు తొలగించడం కోసమే ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం నిర్వహించి నియోజకవర్గ ప్రజలకు అండగా నిలిచిన బసవతారకం హాస్పిటల్ యాజమాన్యానికి వైద్యులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన : ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి..!!



**అక్టోబర్ 30 (అఖండ భూమి న్యూస్):** హైదరాబాద్ జిల్లా నాగోల్ లోని నవ కన్వెన్షన్ హాల్లో జరిగిన చండూరు మాజీ సర్పంచ్ కల్మికొండ జనార్ధన్ గారి కుమారుడి వివాహ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన మునుగోడు శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి, ఈ కార్యక్రమంలో చండూర్ మున్సిపాలిటీ తాజా మాజీ వైస్ చైర్మన్ దోటి సుజాత%-%వెంకటేష్ యాదవ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంట సత్యం, మాజీ సర్పంచ్ కావాలి ఆంజనేయులు,2వ వార్డు కౌన్సిలర్ మంచుకొండ సంజయ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కారింగు రామూర్తి,రావిరాల మోహన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కలెట్ల మారయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు కడారి లక్ష్మణ్, తదితరులు పాల్గొనరు..

## నీట మునిగిన పంటలకు రైతులకు నష్టపరిహారం చెల్లించాలి:- కొమ్ము గణేష్



**చండూర్ అక్టోబర్ 30 (అఖండ భూమి న్యూస్):** ఆరు నెలల కష్టపడి పండించిన పంట చేతికి వచ్చే సమయంలో వాతావరణంలోని మార్పులతో వచ్చిన తుపాన్ వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారు అని సామాజిక ఉద్యమకారుడు కొమ్ము గణేష్ ఆవేదన వ్యక్తం చేశారు తుపాన్ వల్ల నష్ట పోయిన ప్రతి గ్రామాన్నికి అధికారులు పోయి పంట నష్టంను అంచనావేసి నష్టపోయిన పత్తి పంట ,వరి పంట కు ప్రతి ఎకరాకు 20 వేల రూపాయలు చొప్పున ప్రతి రైతుకు నష్ట పరిహారం ప్రభుత్వం అందించాలని సామాజిక ఉద్యమకారుడు కొమ్ము గణేష్ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు, పత్తి పంట రైతులు పత్తి తీయడానికి కుల్లీమనుషులు రాక పత్తి వర్షానికి తడిసి దళారులకు చాలా నష్టం కు పంట అమ్మకం చేస్తున్నారు అని చండూరు మండల లో %ఎ ఆ% లు ఓపెన్ కాకపోవడం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అని సామాజిక ఉద్యమకారుడు హ్యాక్యానించారు ,ఈ తుపాన్ ను దృష్టిలో పెట్టుకొని పత్తి తేమ శాతాన్ని 25 నుండి 30 శాతం ఉన్న సిసిఐ కొనుగోలు చేసిలా చర్యలు తీసుకోవాలని కొమ్ము గణేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు..

## విద్యా అభివృద్ధికి శ్రద్ధ చూపటం అభినందనీయం..



**సూర్యాపేట , అక్టోబర్ 20(అఖండ బూమి న్యూస్):** విద్యా అభివృద్ధికి శ్రద్ధ చూపటం అభినందనీయమని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పెద్దిరెడ్డి రాజా, డాక్టర్ రాంమ్మూర్తి అన్నారు.గురువారం జిల్లా కేంద్రం లోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఉమెన్స్ డిగ్రీ కాలేజీలో విద్యార్థులకు గతంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ, తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ శ్రీ పటేల్ రమేష్ రెడ్డి సుమారు 50 వేల రూపాయల విలువైన సీలింగ్ ఫ్యాన్స్, ట్యూబ్ లైట్లను తన సొంత నిధులతో అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడారు. విద్యార్థినులు చదువుకునే వాతావరణం మరింత అనుకూలంగా ఉండేలా కృషి చేస్తామన్న పటేల్ రమేష్ రెడ్డి, త్వరలోనే సుమారు 5 లక్షల వ్యయంతో ఆధునిక కంప్యూటర్లు ఏర్పాటు చేసేందుకు కూడా చర్యలు ప్రారంభించనున్నట్టు ప్రకటించారు. విద్యే భవిష్యత్తు నిర్మాణానికి పునాది అన్న నమ్మకంతో విద్యా అభివృద్ధికి శ్రద్ధ చూపటం అభినందనీయమని అభిప్రాయపడ్డారు.విద్యార్థులకు ట్యూబ్ లైట్స్ సీలింగ్ ఫ్యాన్స్ అందజేశారు.ఈ సందర్భంగా అధ్యాపకులు, విద్యార్థినులు తమ కళాశాల అభివృద్ధికి అండగా నిలుస్తున్న పటేల్ రమేష్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ వెలుగు వెంకన్న,నేరెళ్ల మధు, షేక్ ఫారుక్,యాట వెంకన్న, జ్యోతి కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ ఉద్యోగుల బకాయిలను చేయాలని కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా



**సూర్యాపేట, అక్టోబర్ 30,(అఖండ బూమి న్యూస్):** తెలంగాణ రిటైర్డ్ ఉద్యోగుల బకాయిలు సాధన కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. మార్చి 2024 నుంచి పెన్షన్ బకాయిలు ఏక మొత్తంగా చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆ కమిటీ జిల్లా అధ్యక్షుడు కోటయ్య, కార్యదర్శి షేక్ సుభాని, గౌరవ అధ్యక్షుడు తల్లాడ ఉపేందర్ రావ్ డిమాండ్ చేశారు. పదవీ విరమణ తర్వాత ఈ ప్రయోజనాలపై వృద్ధాప్య జీవితం ఆధారపడి ఉంటుందని, ఆర్థిక ప్రయోజనాలు అందకపోవడం వల్ల అనారోగ్య సమస్యలకు చికిత్స చేయించుకోలేక, పిల్లల పెళ్లిళ్లు, ఇతర ముఖ్యమైన ఖర్చులకు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.పదవీ విరమణ పొందిన ప్రభుత్వ ఉద్యోగుల బకాయిలు వెంటనే విడుదల చేసి ఆదుకోవాలని సిఎంకు విజ్ఞప్తి చేశారు. అనంతరం కలెక్టరేట్లో ఈవో సుదర్శన్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో టీ.సాయి రెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, వెంకటరామిరెడ్డి,దశరథ రామారావు, జ్ఞాన్ సుందర్ కృష్ణమూర్తి, సుధాకర్, అంజయ్య తదితరులు ఉన్నారు.

## వివాహ మహోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బిక్షమయ్య



**ఆత్మకూర్ ఎం అక్టోబర్ 30. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు ఎం మండల కేంద్రంలోని వైబిఆర్ ఫంక్షన్ హాల్ లో హరీష్ కుమార్ వివాహం సంధ్యతో జరిగింది. ఈ వివాహ మహోత్సవానికి ఆలేరు మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బూడిద బిక్షమయ్య గౌడ్ హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, వధూవరుల కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు...

## వర్షాల కారణంగా జనాలు భయభ్రాంతులకు గురవుతున్నారూ..!!



**గట్టుప్పల్ అక్టోబర్ 30 (అఖండ భూమి న్యూస్):** మెంత తుఫాన్. ప్రభావం బీభత్సమైన వర్షాల కారణంగా. జనాలు భయభ్రాంతులకు గురవుతున్నారని వారి ప్రాణాలకు ఎలాంటి ఆటంకం కలగకుండా గౌరవనీయులైన నల్లగొండ జిల్లా కలెక్టర్. త్రిపాటి మేడం ఆదేశాలని సూచన మేరకు అనుసరిస్తూ. ప్రతి మండల ప్రజా పరిషత్ ఆఫీసర్స్. గ్రామాలలో మట్టి గోడలతో నిర్మించుకున్న ఇండ్లను. వర్షం కారణం చేత. కూలి పరిస్థితి ఉన్న ఇండ్లని ఖాళీ చేయాలని ప్రజలు సురక్షితమైన ఇండ్లలో ఉండాలి అని.. మండల ప్రజా పరిషత్తు ఆఫీసర్ ప్రతి గ్రామ గ్రామం తిరుగుతూ ప్రజలని సురక్షితమైన ఇండ్లలో ఉండాలి అని..మట్టి గోడలు ఉన్న ఇండ్లను పరిశీలించి ప్రజల కి మండల ప్రజా పరిషత్ ఆఫీసర్ వసంత లక్ష్మి. ఎంపీ ఓ. వి సునీత వెళ్ళమ కన్య గ్రామ సెక్రెటరీ కృష్ణ అధికారులు వెల్మకాన్నే గ్రామంలో ఈరోజు కుటుంబ సభ్యులు దగ్గరికి నేరుగా వెళ్లి చెప్పడం జరిగింది..

## మొంథా తుఫాన్ ప్రభావం వలన విస్తారంగా వర్షాలు కురిసి కుంటలు చెరువులు నిండి మత్తడి పోస్తూ మొత్తం బజార్లు అన్నీ జలమయమైనాయి..!!



**చండూరు అక్టోబర్ 30 (అఖండ భూమి న్యూస్):** నల్లగొండ జిల్లా చండూరు మున్సిపాలిటీలోని అంగడి పేటలో నివాసం ఉంటున్న శ్రీ రాపోలు లక్ష్మయ్య, శ్రీ వలకీర్తి ప్రభాకర్ ఇండ్లలోని మగ్గాల గుంటలలోనికి ఊట నీరు వస్తున్నది.ఉదయం నుండి సాయంత్రం వరకు ఊట నీటిని తోడి వేయడం జరిగింది.శ్రీ రాపోలు లక్ష్మయ్య గారి రాజ్ కోట్ మగ్గం పైన ఉన్న రాజ్ కోట్ పట్టు చీర, జరీ, నేయడానికి ఉపయోగించే ఎంటు తడిసి పోయింది. నష్టం వాటిల్లింది.చండూరు వెళ్లి వారిని పరామర్శించడానికి తెలంగాణ చేనేత కార్మిక సంఘం తరపున రాష్ట్ర కార్యదర్శి శ్రీ ముషం నరహరి గారు, రాష్ట్ర కమిటీ సభ్యులు శ్రీ కర్నాటి వెంకటేశం గారలు వలకీర్తి ప్రభాకర్ గారల ఇండ్లలో మగ్గం గుంటలో ఊట నీరు మరియు తడిసిన రాజ్ కోట్ పట్టు చీర, జరీ, ఎంటును పరిశీలించడం జరిగింది.చండూరు మగ్గాలలోకి ఊట నీటి ప్రవాహం వసున్నదని రాష్ట్ర కమిటీ చేనేత పై అధికారులకు తెలియజేసినాము.రాష్ట్ర కమిటీ తరపున శ్రీ జిల్లా కలెక్టర్ గారిని కలసి మగ్గాల గుంటలలోనికి నీరు వచ్చి నష్ట పోయిన వారికి ఆర్థిక సహకారం అందించాలని కోరుతామన్నారు.రాపోలు లక్ష్మయ్య గారికి జరిగిన నష్టం ప్రభుత్వం ఆర్థిక సహకారం అందించాలని శ్రీ ముషం నరహరి, శ్రీ కర్నాటి వెంకటేశం గారలు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో చండూర్ చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు శ్రీ రాపోలు వెంకటేష్, ఉపాధ్యక్షులు శ్రీ పున్న జనార్ధన్, స్థానిక చేనేత నాయకులు శ్రీ కర్నాటి గణేష్, శ్రీ చెరుపల్లి గణేష్, శ్రీ చిలుకూరి రాములు గారలు పాల్గొన్నారు..

## దేవస్థాన ప్రతిష్టను దిగజార్చుతున్న అవినీతి అధికారులు



**యాదగిరిగుట్ట అక్టోబర్ 30. (అఖండభూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం అయిన శ్రీ యాదగిరి లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయ ప్రతిష్టను అవినీతి అధికారులు దిగజార్చుతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. బుధవారం నాడు 1,90,000 రూపాయల లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు దొరికిన ఇంచార్జి ఎస్సీ రామారావు తీరుపై పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వారం రోజుల క్రితం దేవాదాయ ధర్మాదాయ శాఖ ఎస్సీ గా బాధ్యతలు స్వీకరించిన రామారావు యాదగిరిగుట్ట ఆలయం లో లడ్డు కౌంటర్ టెండర్ ద్వారా మిషనరీ సప్లై చేసిన కాంట్రాక్టర్ కు 11 లక్షల 50 వేల రూపాయల విలువచేసే యంత్రాన్ని ఇప్పించినందుకు 20% కమిషన్ అడగడంతో ఇద్దరి మధ్య లక్ష 90 వేల రూపాయలకు ఒప్పందం కుదిరింది, బుధవారం నాడు సాయంత్రం హైదరాబాదులోని మేడిపల్లిలో కాంట్రాక్టర్ రామారావుకు నగదు ఇస్తుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. రామారావు కు సంబంధించిన యాదగిరిగుట్ట దేవస్థానంలో కూడా కొన్ని ఫైళ్లను స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. రామారావుకు హైదరాబాదులోని ఎల్బీనగర్లో ఉన్న ఇంటిపై కూడా రెండు టీముల ఏసిబి అధికారులు దాడులు నిర్వహించారు. పూర్తి సమాచారాన్ని అందిస్తామని ఏసిపి డిఎస్పి చెప్పారు. రామారావును జ్యూడిషియల్ రిమాండ్ కొరకు నాంపల్లి కోర్టుకు తరలిస్తున్నట్లు తెలిపారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రజలకు ఇలాంటి సమాచారం ఉంటే అందించాలని కోరారు....

అఖండ భూమి

శుక్రవారం 31-10-2025

## ముఖ్యమంత్రిని కలిసిన ఆజరుద్దీన్....



**హైదరాబాద్ అక్టోబర్ 30. (అఖండభూమి న్యూస్):** మాజీ క్రికెటర్, మాజీ ఎంపీ అజహరుద్దీన్ గురువారం నాడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. మహమ్మద్ అజారుద్దీన్ ను మైనార్టీ కోటాలో రాష్ట్ర మంత్రివర్గంలో తీసుకోనునందున అజహరుద్దీన్ తో పాటు మైనార్టీలు ముఖ్యమంత్రిని కలిసి, మైనార్టీల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో మైనార్టీ సంఘాలు కాంగ్రెస్ పార్టీకి మద్దతు ప్రకటించాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించిన అనంతరం మాట్లాడుతూ మంత్రివర్గంలోకి మైనార్టీలకు సముచిత స్థానం కల్పించేందుకే ఆజారుద్దీన్ ను మంత్రివర్గంలోకి తీసుకున్నామని చెప్పారు. మైనార్టీ ల సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రి వివేక్ వెంకటస్వామి, ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, అజహారుద్దీన్, ఫహీం, ఖురేషి, మైనార్టీ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు....

## వధూవరులను ఆశీర్వదించిన క్యామ....



**చౌటుప్పల్ అక్టోబర్ 30.(అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలంలోని ధర్మన్నగూడ గ్రామానికి చెందిన మందుల జయమ్మ బిక్షమయ్యల కుమారుడు శంకర్ శంకర్ కురుమ వివాహం మౌనికతో జరిగింది. ఈ వివాహ వేడుకకు బిఆర్ఎస్ భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ ఇంచార్జి క్యామ మల్లేశం వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు, ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, వధూవరుల కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు....

## ప్రజలు ప్రమాదాలకు దూరంగా ఉండాలి.

**మూసి నదిపై బీమారం లో-లెవల్ బ్రిడ్జి వద్ద నీటి ప్రవాహ పరిస్థితులు పరిశీలించిన ఎస్పి నరసింహాలి**

**అత్యవసర సమయాల్లో డయల్ 100 కు ఫోన్ చేసి పోలీస్ సేవలు పొందాలి.**



**సూర్యాపేట, అక్టోబర్ 30,(అఖండ బూమి న్యూస్):** ప్రజల రక్షణలో పోలీసు అనుక్షణం అప్రమత్తంగా పని చేస్తున్నారు అని జిల్లా ఎస్పి నరసింహ అన్నారు. వర్షాల దృష్ట్యా మూసి నది ఉధృతంగా ప్రవహిస్తున్నందున గురువారం సూర్యాపేట రూరల్ పరిధి వేదిరేవారి గూడెం వద్ద మూసి నదిపై భీమారం లో-లెవెల్ బ్రిడ్జి వద్ద నీటి ప్రవాహ పరిస్థితిని ఎస్పీ కె.నర్సింహా పరిశీలించారు. వర్షాల సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధిక వర్షాల వల్ల చెరువులు నదులు కుంటలు నిండి ప్రమాదకర రీతిలో ఉన్నాయని వాటిలోకి ఎవరు దిగవద్దని ఎస్పీ సందర్భంగా కోరారు. తుఫాను ప్రభావంతో రెండు రోజులుగా విస్తారంగా కురిసిన వర్షాలు దృష్ట్యా అతను చెరువులు కుంటలు నీటితో నిండి ఉండి ప్రమాదకర స్థితిలో ప్రవహిస్తున్నాయి దీనిపై జిల్లా పోలీస్ శాఖ అప్రమత్తమై ప్రమాదకరంగా ఉన్న స్థలాల వద్ద భద్రతా చర్యలు తీసుకోవడం జరిగింది పోలీస్ పికెట్స్ ఏర్పాటు చేయడం నీటి ప్రవాహం లోకి ఎవరు వెళ్లకుండా రోడ్లపై బారికెడ్ లు, వాహనాలు అడ్డుగా పెట్టడం జరిగింది. అలాగే రోడ్లపై విరిగిపడిన చెట్ల ను తొలగించడం, నీటి ప్రవాహంలో చిక్కుకున్న వాహనాలను తీయడం, ప్రమాదంలో ఉన్న ప్రజలను కాపాడడం జరిగినది, అలాగే తెగిపోయిన రోడ్లను సంబంధిత అధికారితో కలిసి మరమ్మతులు చేయించడం జరిగినది అని తెలిపారు. జిల్లా పోలీస్ శాఖ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజారక్షణలో నిరంతరం కృషి చేస్తుంది అన్నారు. అత్యవసర పరిస్థితుల్లో సెలవలు రద్దు చేసి సిబ్బందిని అందుబాటులో ఉంచాము అని ఎస్పి అన్నారు. ఎస్పి వెంట రాజశేఖర్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, బాలు నాయక్, సిబ్బంది ఉన్నారు.

## మెంద తుఫాన్ దాటికి కూలిన ఇల్లు....





**యాదగిరిగుట్ట అక్టోబర్ 30. (అఖండ భూమి న్యూస్):** మెంద తుఫాన్ దాటికి యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలంలోని మల్లాపూర్ గ్రామానికి చెందిన నేరటి ఐలమ్మ ముత్యాలు కుల నివాసం కూలిపోయింది. ఐలమ్మ ముత్యాలు దంపతుల నివాసం కూలిన విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ గ్రామ శాఖ నాయకులు కర్రె చంద్రశేఖర్ కూలీల నివాసాన్ని పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇప్పటివరకు ఐలమ్మ ముత్యాల్ ల నివాసాన్ని పరిశీలించి, నష్టపరిహారం కోసం ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య దృష్టికి తీసుకువెళ్లడంలో వైఫల్యం చెందారని ఆరోపించారు. ఐలమ్మ ముత్యాల్ దంపతులకు వెంటనే ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. లేకుంటే బిఆర్ఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని హెచ్చరించారు.

## మృతుని కుటుంబానికి బియ్యం అందజేసిన బీర్ల ఫౌండేషన్



**యాదగిరిగుట్ట అక్టోబర్ 30. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణ కేంద్రానికి చెందిన ఎం బాబు ఇటీవల మరణించిన విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సతీమణి, బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత గురువారం నాడు కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి, మనోధైర్యం కల్పించారు. అనంతరం బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బంధారపు భిక్షపతి గౌడ్, తాజా మాజీ మున్సిపల్ కౌన్సిలర్ ముక్కెర్ల మల్లేష్ యాదవ్, పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్య నిర్వాహక అధ్యక్షులు గుండు నరసింహ గౌడ్, నాయకులు హిరే కార్ లఖాన్ బాయ్, మృతుని కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు....

## ఏసిపి ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం....



**యాదగిరిగుట్ట అక్టోబర్ 30. (అఖండభూమి న్యూస్):** పోలీసు అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలోని లక్కీ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన మెగా రక్తదాన శిబిరంలో యువత పెద్ద ఎత్తున పాల్గొనడం అభినందనీయమని ఏసిపి శ్రీనివాస్ నాయుడు అన్నారు. సమాజం కోసం పోలీసులు చేసిన త్యాగాలను, సేవలను ఈ సందర్భంగా వివరించారు. అమర పోలీసులకు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట రూరల్ సిఐ మాదాస్ శంకర్ గౌడ్, తుర్కపల్లి ఎస్సై తక్యుద్దీన్, యువత బొత్త రాములు, జింకల ఎల్లేష్, గజం వంశీ, సాప మల్లేష్, జూపల్లి బాలస్వామి, జెల్ల గణేష్, గడిపే కృష్ణ, తదితరులు పాల్గొన్నారు....

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ చేసిన కలెక్టర్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధిబీ అక్టోబర్ 29 (అఖండ భూమి న్యూస్)బీ**

**ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలి**

**పారిశుద్ధ్య పనుల తీరు పరిశీలన**

**మున్సిపాలిటీ పరిధిలోని ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనుల తీరు పై ఆరా**

**జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్**




**అక్టోబర్ 30 (అఖండ భూమి న్యూస్):** వర్షాల కారణంగా పట్టణంలో పారిశుద్ధ్య పరిస్థితులు ప్రభావితమవుతున్న నేపథ్యంలో మున్సిపాలిటీ పరిధిలో రాజంపేట పారిశుద్ధ్య పనుల తీరును ప్రత్యక్షంగా పరిశీలించారు. మురుగు నీటి పారుదల, చెత్త సేకరణ, రోడ్ల శుభ్రత వంటి అంశాలను పరిశీలించి సంబంధిత అధికారులకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజల ఆరోగ్య భద్రత దృష్ట్యా నీటి నిల్వలు లేకుండా చూడాలని, చెత్తను సమయానికి తరలించడంతో పాటు, శానిటేషన్ వర్కర్లు పర్యవేక్షణలో ఉండేలా చూడాలని సూచించారు. "వర్షాకాలంలో వ్యాధుల వ్యాప్తిని నివారించేందుకు పారిశుద్ధ్యం అత్యంత ప్రాధాన్యత కలిగినదని అధికారులు, మున్సిపల్ సిబ్బంది అప్రమత్తంగా ఉండి పారిశుద్ధ్యం పై ప్రత్యేక చర్యలు చేపట్టాలని అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల తీరును పరిశీలించారు అనంతరం రాజంపేట లో లబ్దిదారులు నిర్మించుకుంటున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనుల పురోగతిని పరిశీలించి, మాట్లాడుతూ నిరుపేదలకు గూడు కల్పించే ఉద్దేశంతో ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని ,త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నిబంధనల ప్రకారం నిర్దేశిత విస్తీర్ణంలో ఇల్లు నిర్మించుకునేల లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని, మార్క్అవుట్ అయిన వివరాలు అధికారులను అడిగి తెలుసుకొని వంద శాతం మార్క్అవుట్ పనులు పూర్తి చేయాలని, బేస్ మెంట్, రూఫ్ , స్లాబ్ స్థాయిల వారీగా పూర్తి అయిన పనులకు సంబంధించి లబ్ధిదారుల ఖాతాలలో బిల్లులు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు ప్రభుత్వం ఇసుకను ఉచితంగా అందిస్తుందని, ఈ అవకాశాన్ని వినియోగించుకుని లబ్ధిదారులు త్వరితగతిన ఇంటి నిర్మాణం పూర్తి చేసుకోవాలని తెలిపారు. ఇందిరమ్మ గృహ నిర్మాణాలు పరిశీలిస్తూ లబ్ధిదారులు ఇందిరమ్మ కమిటీ సభ్యులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లబ్ధిదారులు ఇంటి నిర్మాణాల్లో ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, సంబంధిత అధికారులకు వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయినప్పటికీ నిర్మాణం ప్రారంభించని లబ్ధిదారులను ప్రోత్సహించి, త్వరితగతిన ఇంటి నిర్మాణాలు పూర్తిచేయాలని సూచించారు. తదుపరి సారంపల్లి గ్రామంలో ఇందిరమ్మ గృహ లబ్ధిదారుడి ఇంటి నిర్మాణం భూమిపూజ లో పాల్గొన్నారు. కమిటీ సభ్యులతో సమావేశమై, ఇండ్ల నిర్మాణం వేగవంతంగా జరిగేలా చూడాలని ఆదేశించారు. ఇంకా అర్హత కలిగిన వారు దరఖాస్తు చేసిన పక్షంలో వారికి కూడా శాంక్షన్ మంజూరు చేస్తామని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల్లో ఫైనాన్షియల్ గా ఇబ్బందులు తలెత్తితే ఐకెపి ద్వారా మహిళా సంఘాల ద్వారా బ్యాంక్ రుణాలు ఇప్పించి లబ్దిదారులకు సహయ సహకారాలు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి మదన్మోహన్ , పి.డి. హౌసింగ్ శ్రీ జైపాల్ రెడ్డి , మున్సిపల్ కమిషనర్ సి.హెచ్. రాజేందర్ రెడ్డి , డిప్యూటీ తహశీల్దార్, ఆర్.ఐలు, వార్డ్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ రంగ సంస్థల ఉనికిని ప్రశ్నార్థకం చేస్తున్న బిజెపి ప్రభుత్వం



**అక్టోబర్ 30 (అఖండ భూమి న్యూస్):** దేశంలో ప్రభుత్వ రంగ సంస్థలను లేకుండా చేయడమే బిజెపి ప్రభుత్వ లక్ష్యంగా ముందుకు సాగుతోంది. ప్రభుత్వ రంగ ఆధీనంలోనే బ్యాంకు, బీమా సంస్థలలోని ప్రైవేట్ మేనేజింగ్ డైరెక్టర్లు ప్రభుత్వ రంగాల ఉనికిని ప్రమాదంలో పడవేసే ఏత్తుగడకు నరేంద్ర మోడీ ప్రభుత్వం తీరదీసింది అనడంలో ఎలాంటి సందేహం లేదు. ప్రైవేటు కంపెనీలను ప్రభుత్వ రంగ బ్యాంకింగ్, బీమా సంస్థల్లోకి అనుమతించడంతో సంతృప్తి చెందని ప్రైవేటు పెట్టుబడిదారుల సమూహం ఏకంగా ప్రభుత్వ రంగ బ్యాంకింగ్, భీమ రంగాలలోకి ప్రవేశించడానికి ప్రభుత్వం ద్వారా మార్గాన్ని సుమగం చేసుకున్నాయి. ఇప్పటికీ కేంద్ర ప్రభుత్వ రంగ వ్యతిరేక విధానాలను ప్రజలు అర్థం చేసుకోకపోతే నష్టాన్ని అంచనా వేయడంతో మనమంతా విఫలమైనట్లే. దురదృష్టవశాత్తు ప్రభుత్వ విధానాల రూపకల్పన చేసే సివిల్ సర్వీసెస్ అధికారులు కూడా ప్రభుత్వ రంగాల్లో ప్రైవేటు పెత్తనానికి వత్తాసు పలకడం దురదృష్టకరం. ప్రభుత్వ నిర్ణయాలకు వారు తల ఊపడం దేశ ఉనికికే ప్రశ్నార్థకం. ప్రభుత్వ రంగ బ్యాంకింగ్, ఇన్సూరెన్స్ రంగంలో మేనేజింగ్ డైరెక్టర్ స్థానాలను ఒక స్థానాన్ని ప్రైవేటు కార్పొరేట్ వ్యవస్థనుండి నింపాలనే నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం మార్గదర్శకాలు, ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ ద్వారా విడుదల చేసింది. ఇది అత్యంత ప్రమాదకరమైన అడుగు. అక్టోబర్ 4వ తేదీన అపాయింట్మెంట్స్ కమిటీ ఆఫ్ కేబినెట్ ఈ మేరకు మార్గదర్శకాలను, నియమ నిబంధనాలను విడుదల చేసింది. ఇన్సూరెన్స్ సంఘంలో మేనేజింగ్ డైరెక్టర్ల స్థాయిలో ఒకరిని ప్రైవేట్ సెక్టార్ నుండి తీసుకునే విధంగా బ్యాంకింగ్ రంగంలో పూర్తికాల డైరెక్టర్లు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు, మేనేజింగ్ డైరెక్టర్ స్థాయిలో ప్రైవేటు సెక్టార్ నుండి తీసుకునే విధంగా ఈ మార్గదర్శకాలు సూచించడం ప్రజల సంపదకు రక్షణ లేకుండా పోతుంది. పార్లమెంటులో చట్టం ద్వారా దిద్దుకున్న ఈ ప్రభుత్వ రంగ బ్యాంకింగ్, బీమా రంగంలో అత్యున్నత స్థాయి విధులను చట్టాలలో మార్పులు తీసుకురాకుండా నిర్ణయించడం మంచి పరిణామం కాదు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యాక్ట్ 1955, ఎల్ఐసి ఆఫ్ ఇండియా యాక్ట్ 1956, బ్యాంకింగ్ కంపెనీల చట్టం 1970, 1980 తదితర చట్టాలలో ఎలాంటి మార్పులు తీసుకురాకుండా ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ ద్వారా నియామకాలపై మార్గదర్శకాలు ఇవ్వడం దొడ్డిదారి, లోపాయికారి ఒప్పంద చర్యగా ఆర్థిక నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఈ చర్యను దేశంలోని ప్రతి ఒక్కరూ తప్పు పట్టాల్సిన చర్య. లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాలో నలుగురు మేనేజింగ్ డైరెక్టర్లు ఉంటారు. ఆ నలుగురు కూడా ఎల్ఐసి లో ఒక అసిస్టెంట్ అడ్మినిస్ట్రేటివ్ అధికారిగా తమ ప్రయాణాన్ని మొదలుపెట్టి, అంచలంచలుగా ఎదిగి దాదాపు ముప్పై ఏళ్ల సర్వీసులు పూర్తిచేసిన తర్వాత మేనేజింగ్ డైరెక్టర్ పదవికి అర్హులు అవుతారు. అలాంటి వారికి ఇంటర్వ్యూలు నిర్వహించి కేంద్ర ప్రభుత్వం మేనేజింగ్ డైరెక్టర్ గా నియమకమిస్తోంది. ఇలా నింపబడిన నలుగురు డైరెక్టర్లలో ఇకనుండి ఒకరు ప్రైవేట్ రంగం నుండి నియమింపబడతారని అధికారికంగా మార్గదర్శకాలను డిపార్ట్మెంట్ ఆఫ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ విడుదల చేసింది. ఇప్పుడు మేనేజింగ్ డైరెక్టర్లలో ఒకరిని బయట నుంచి చూపించడానికి మరో దురుద్దేశం కూడా లేకపోలేదు. అదేమంటే ఎల్ఐసి ఆఫ్ ఇండియాకు చైర్మన్గా (ప్రస్తుతం ఈ పదవిని చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ గా ఐపిఓ అనంతరం పునర్నిర్మామకరణం) నియమింపబడాలంటే ప్రస్తుతానికి మేనేజింగ్ డైరెక్టర్లలో ఒకరిని ఎంచుకునే ఆనవాయితీ (కేంద్ర ప్రభుత్వ నియామక ప్రక్రియ ద్వారా నిబంధనలను అనుసరించి అర్హులైన వారిని మాత్రమే) కొన్ని దశాబ్దాలుగా కొనసాగుతుంది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గవర్నర్గా ఆర్థిక రంగ నిపుణులుగా ప్రజలకు సుపరిచితం అయిన రఘురాం రాజన్, వర్జిత్ పటేల్ ప్రస్తుత ప్రభుత్వ విధానాలతో వేగలేక తమ పదవులకు రాజీనామా చేసిన అనంతరం తమ అన్యాయులైన ఒక ఐఏఎస్ అధికారిని రిజర్వు బ్యాంకు గవర్నర్గా కేంద్ర ప్రభుత్వం నియమించుకోని తమకు అనుకూలమైన విధంగా పరిపాలన కొనసాగిస్తుంది. లక్షల కోట్ల రూపాయల నిధుల మళ్లింపు కూడా జరిగిందని వివిధ మధ్యమాల ద్వారా దేశ ప్రజలందరికీ తెలిసిందే. మేనేజింగ్ డైరెక్టర్లను నియమించడానికి కేంద్ర ప్రభుత్వానికి పూర్తి హక్కులు ఉన్నవి, ఎవరినైనా నియమించవచ్చు. నియమింపబడిన డైరెక్టర్లు అదే రంగానికి సంబంధించిన అనుభవజ్ఞులైతే ఆ సంస్థలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. జీవిత బీమా విభాగం వసులైన ప్రీమియాన్ని పెట్టుబడులుగా పెట్టి లాభార్జన కోసం కేవలం ఆర్థిక లావాదేవీలను నిరపే రంగం కాదు అనేది స్పష్టం. ఇన్సూరెన్స్ రంగంలో క్లైమ్ల చెల్లింపు అత్యంత ప్రధానమైనది. ఈ క్లైమ్ల చెల్లింపు నాణ్యమైన పద్ధతిలో జరగాలంటే నూతన వ్యాపార సేకరణ కూడా చాలా నాణ్యతతో కూడుకున్నదై ఉండాలి. అలాంటి పటిష్టమైన నూతన వ్యాపారాన్ని సేకరించాలంటే పాలసీదారులకు, కంపెనీకి అనుసంధానంగా పనిచేస్తున్న ఏజెంట్లు, ఇతర ఇంటర్మీడియరీస్ అనగా బ్యాంకులు, బ్రోకర్లు వంటి పటిష్టమైన నియంత్రంలో పనిచేయాల్సి ఉంటుంది. వేరే సి ఏజెంట్ల నియమకం, బ్యాంకు ఇన్సూరెన్స్ లో పాల్గొనే బ్యాంకులను గుర్తించడం. ఇన్సూరెన్స్ బ్రోకర్లను గుర్తించడం. నాణ్యమైన నూతన వ్యాపారాన్ని అండర్ రైట్ చేయడం కూడా ఒక క్రమ పద్ధతిలో జరిపించడం, తరువాత ఎదురయ్యే క్లైమ్లను సక్రమంగా పరిష్కరించడం సంస్థ యొక్క ప్రధాన కర్తవ్యాలు.పైన వివరించిన ప్రధాన కర్తవ్యాలను ఫలితం ముఖంగా నిర్వర్తించాలంటే అనుభవజ్ఞులైన అంతర్గత ఉద్యోగుల్లో నియమకాలను పెంచుకోవడం సర్వదా శ్రేయస్కరం. ఈ క్రమంలో ప్రీమియంను పెట్టుబడునుగా మలచి, వచ్చిన రాబడిని మెచ్యూరిటీ క్లెయిమ్ల ద్వారా చెల్లించడం అనేది ఒక భాగం మాత్రమే. బయట నుండి నియమింపబడిన డైరెక్టర్లు మార్కెట్ పై అవగాహన కలిగి ఉండే అవకాశం ఉంది, వాదనలేం కానీ సంస్థల్లోని అంతర్గత ఉద్యోగులు కూడా మార్కెట్ పై అవగాహన స్థాయిలో తక్కువ ఏమి కాదనేది అందరికీ తెలిసిందే. పంచలంచలుగా వారికి సదర్ తర్ఫీదు కూడా కంపెనీలు ఇస్తూనే వస్తున్నాయి. బీమా ప్రీమియాన్ని మార్కెట్లో పెట్టుబడిగా పెట్టి లాభాలు పొందే అవకాశాలు తక్కువగా ఉన్నప్పుడు అలాంటి నిపుణుల ఆవశ్యకత అంతగా అవసరం ఉండదు. ప్రస్తుతం భారతీయ జీవిత బీమా సంస్థ దగ్గర మొత్తం లైఫ్ ఫండ్ లో దాదాపు 38 లక్షల కోట్ల రూపాయలు అనగా 75% వరకు ప్రభుత్వం, కానీ అనుబంధ సంస్థల్లో మాత్రమే పెట్రోల్ బదులుగా పెట్టింది. ఇలాంటి నిర్దేశం ఎల్ఐసి చట్టం 1956 సెక్షన్ 37 ఏ ప్రకారం స్పష్టంగా ఉన్నది. ఈ నిర్దేశం ఉండడానికి కారణం ఏమిటంటే ఇన్సూరెన్స్ అనేది మరణానంతరం నమ్మకంతో చెల్లించవలసి ఉంటుంది. కాబట్టి లాభా పేక్ష కోసం వచ్చిన ప్రీమియాన్ని విచ్చలవిడిగా మార్కెట్లో ఉపయోగించరాదు అనే నిబంధన ఎల్ఐసి ని జాతీయకరణం చేసినప్పుడే నిర్దేశించారు. చిన్న ముత్తాల ద్వారా సేకరించిన పొదుపును జాతీయ మౌలిక వసతుల కోసం వినియోగించాలని కూడా ఎల్ఐసి లక్ష్యాలలో ఒకటిగా ప్రకటించారు. ఇలాంటి అద్వితీయ ప్రజోపయోగ లక్ష్యాలకు తిరోధక కలిసి ఏడు దశాబ్దాల కాలం సేకరించిన పొదుపుపై ఆజమానిషిని అసంబద్ధమైన వ్యక్తులకు కట్టబెట్టడం వెనక కుట్రలు లేవని ఎవరు నమ్మలేరు. ప్రభుత్వ రంగ సంస్థలను కొనసాగించడం ప్రస్తుత కేంద్ర ప్రభుత్వానికి ఏ మాత్రం ఇష్టం లేని అంశం అనేది సుస్పష్టం. పోటీ తత్వం ద్వారా సేవలు మెరుగవుతాయని టెలికాం సెక్టార్ లోకి ప్రైవేటు వ్యక్తులను ఆహ్వానించి ఓ 15 ల పాటు పోటీ తత్వాన్ని నడిపిన తర్వాత నియమ నిబంధనలన్నింటికీ తిరోధకాలు ఇచ్చి, ప్రైవేట్ సంస్థను హిస్టారికన ప్రోత్సహించింది అనేది మనందరికీ తెలిసిందే. ఇప్పుడు మళ్లీ ఏకస్వామ్యం దిశగా భారత టెలికం రంగాన్ని రిలయన్స్ నేతృత్వంలోని జియోకి అప్పగించబోతున్నది. ఉత్పాదక ఖర్చులు నామ మాత్రమే కేవలం ఆపరేటింగ్ ఖర్చులు మాత్రమే ఉన్న టెలికం రంగానికి సేవలు మరింత చౌకగా అందుకోవచ్చు. కానీ వాళ్ళ లాభాల కోసం ఆ పని జరగడం లేదు. ఇప్పుడు బ్యాంకులు, ఇన్సూరెన్స్ రంగాలలో ప్రైవేటు డైరెక్టర్ల ద్వారా పెట్టుబడుల ప్రభావాన్ని ప్రభావితం చేసి, వాటి పనితీరులో లోపాలున్నట్టుగా ప్రకటించి, పూర్తి ప్రైవేటీకరణకు మార్గం సుగమం చేయడమే లక్ష్యంగా ఈ నిర్ణయం వెనుక దాగి ఉన్న కుట్రగా భావించేందుకు సంకోచించొద్దు. ప్రైవేటు వ్యక్తులు డైరెక్టర్లుగా నియమితులైతే అంతర్గతంగా ఎరిగిన డైరెక్టర్ల నియమకాలకు ప్రాధాన్యత తగ్గే అవకాశం సూ స్పష్టం. ఎప్పుడైతే ప్రభుత్వం కొందరిని తమ ప్రతిపాదనతో నియమిస్తుందో ప్రభుత్వానికి పక్షపాతంగా నిర్ణయాల కోసం సదరు వ్యక్తులు ప్రయత్నం చేయడం జగమెరిగిన సత్యం. బ్యాంకింగ్, ఇన్సూరెన్స్ రంగాల అస్తిత్వం (అటనామీగా నడిచే ప్రక్రియ) ప్రశ్నార్థకంలో పడుతుంది. ఇంతటితో ఆగకుండా వాటాల ఉపసంహరణ ద్వారా వార్షిక సమావేశాల నిర్వహణ తప్పనిసరి అయినందువల్ల సదర్ సమావేశాలలో ప్రభుత్వ రంగంలో ప్రైవేటు యాజమాన్యానికి మరిన్ని అవకాశాలు ఇవ్వాలని ప్రతిపాదన కూడా పెరుగుతాయి. ఈ ప్రక్రియ పెరిగి పెద్దదైతే ప్రభుత్వ రంగాలను పూర్తిగా నిర్వీర్యం చేసి, ప్రైవేటు సంస్థలు హస్తగతం చేసుకుంటాయి. అప్పుడు నష్టపోయేది అందరికీ ఇన్సూరెన్స్ చేర్చాలన్న ఎల్ఐసి లక్ష్యం, లాభాపేట్ లో కొట్టుమిట్టాడే క్లమ్ ల పరిష్కారం. ప్రభుత్వానికి అవసరమైనప్పుడు అపర్ణ హస్తం అందించడానికి ఒక పటిష్ట పరిశ్రమ లేకపోవడం వలన భవిష్యత్తులో దేశ ప్రజలకు, ప్రభుత్వానికి కచ్చితంగా అనుభవంలోకి వచ్చే ప్రశ్న....

## హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డులో వరి ధాన్యం కొట్టుకుపోవడం, పూర్తిగా నానిన ప్రాంతాన్ని గురువారం ఉదయం జిల్లా కలెక్టర్ కె. హైమావతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు





**అక్టోబర్ 30 (అఖండ భూమి న్యూస్):** మొంథా తుపాన్ ప్రభావంతో బుధవారం రోజంతా హుస్నాబాద్ ప్రాంతం కురిసిన దాదాపు 30 సెంటీమీటర్ల భారీ వర్షానికి హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డులో వరి ధాన్యం కొట్టుకుపోవడం, పూర్తిగా నానిన ప్రాంతాన్ని గురువారం ఉదయం జిల్లా కలెక్టర్ కె. హైమావతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

### ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...

నిన్న ఎడతెరిపి లేకుండా కురిసిన కుండపోత వర్షానికి వ్యవసాయ మార్కెట్ గోదాం లోని వెనక ప్రహరీ గోడ కింది భాగంలో గోదాం నీరు బయటికి వెళ్ళే మార్గం వద్ద పోతారం నుండి దాదాపు 3 కిలోమీటర్ల ప్రాంతం నుండి వరద బిన్నంగా గోదాం లోపలికి రావడం తో గోదాం లో నీరు చేరి ధాన్యం పూర్తిగా నానడం, కొట్టుకుపోవడం జరిగిందని తెలియగానే నిన్న సాయంత్రం ఆర్డీఓ రామ్మూర్తి, మార్కెటింగ్ అధికారులు అప్రమత్తమై ప్రహరీ గోడను 2 మీటర్ల పొడవు పూర్తిగా తొలగించడం వల్ల నీరు బయటికి వెళ్లిందని తెలిపారు. గోదాం లో దాదాపు 1500 క్వింటాళ్ల వరి ధాన్యం కొట్టుకుపోవడం జరిగిందని ప్రాథమిక సమాచారం. మార్కెటింగ్ అధికారులు తడిసినది, కొట్టుకుపోయిన, మొలకెత్తిన ధాన్యం వివరాలు నమోదు చెయ్యాలని ఆదేశించారు. ఆ సమాచారాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ప్రక్రియ చేపడతాం అని తెలిపారు. రైతులు నానిన ధాన్యాన్ని ఆరబోసుకోవాలని తేమ తగ్గిన




వెంటనే గన్నిలలో నింపితే కొట్టుకుపోకుండా ఉంటుందని రైతులకు తెలిపారు. వాతావరణ శాఖ మొంథా తుపాన్ ప్రభావం గూర్చి గత కొన్ని రోజులుగా ప్రచార మాధ్యమాల ద్వారా సమాచారం చేరవేశామని అన్నారు . రైతులు హార్వెస్టింగ్ చేసి వెంటనే మార్కెట్ గోదాం కి తీసుకురావడం వలన ఆరా బెట్టడానికి చాలా రోజుల పడుతుందని రైతులు వ్యవసాయ వ్యవసాయ క్షేత్రాలలో ఆరా బోసి తేమశాతం రాగానే గోదాంకి తీసుకురావాలని జిల్లా రైతులకు సూచించారు. కలెక్టర్ వెంట ఆర్డీవో రామ్మూర్తి, డిఎం మార్కెటింగ్ నాగరాజు, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, ఆయా శాఖల అధికారులు , రైతులు తదితరులు ఉన్నారు. జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయం సిద్దిపేట జిల్లా వారిచే జారీ చేయనైనది.

